

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22 అక్టోబర్ 2024 14పేజీలు



# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఫ్లాగ్‌డే నిర్వహణ
- పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది



సూర్య కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు లోపలి పేజిల్లో)







## ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ
# స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

- యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం రోజు ఎమ్మెల్సీ స్థానాల ఓటరు విచారణ, ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 (మిగతా 2లో)

# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

సూర్య వేములవాడ 2లో





## విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించిన
# టీచర్‌పై పోక్సో కేసు

- విద్యార్థినుల పట్ల, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సూర్య రాజన్న సిరిసిల్ల. 2లో

# ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద సోమవారంనాడు ఫ్లాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు. అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు



సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రవ ానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మీడియాతో మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను ఫ్లాగ్ డే సందర్భంగా స్మరించుకుని నివాళులు అర్పించామన్నారు. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా పారా మిలిటరీ మరియు రాష్ట్ర పోలీసులు అమరులయ్యారన్నారు. వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామన్నారు. అమరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమీషనర్ మాట్లాడి వారి సేవలను కొనియాడారు. వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

**(మొదటి పేజి తరువాయి)**

దరఖాస్తులు వస్తే పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని ,వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం. ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి.పోలీస్ శాఖ త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజం లో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ , సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో ,సేవాతత్పరత తో పని చేస్తుందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి



త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోంది. అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ , మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన పోలీసు సోదరులకు జోహారులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, రంగా రెడ్డి, %ణజ=దీ, జజూ%, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, , లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లు కిరణ్ కుమార్ రామకృష్ణ ,వేణు, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, సురేష్, ఎస్.ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను సోమవారం తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయా ల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాల న్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై , అసాంఘిక కార్యకలా పాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ ఎల్లగౌడ్, సిబ్బంది ఉన్నారు.



# విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ పై పోక్సో కేసు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పాఠశాల విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయునిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ హైస్కూల్ లో జిల్లా షీ టీం సిబ్బంది మహిళ చట్టాలపై, షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా కొంత మంది విద్యార్థులు సిబ్బందితో తమ గోడును వెళ్ళబోసుకున్నారన్నారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నరేందర్ అనే టీచర్ కొద్ది రోజులుగా క్లాస్ రూమ్ లో విద్యార్థుల పట్ల బ్యాడ్ టచ్ చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు చేశారన్నారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలని విచారించగా విద్యార్థుల ఫిర్యాదు నిజమేనని తేలిందని ఎస్పీ వెల్లడించారు. గీతానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫిర్యాదు మేరకు నరేందర్ పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో మహిళలను, విద్యార్థినులను వేధింపులకు గురిచేస్తున్న పోకిరీలపై షీ టీం ఆధ్వర్యంలో 38 కేసులు,44 పెట్టి కేసులు నమోదు చేసి పోకిరీల ఆట కట్టించినట్లు ఆయన వివరించారు. జిల్లాలో మహిళలకు,విద్యార్థినులకు జిల్లా షీ టీమ్ అండగా నిలుస్తుంది అన్న ఎస్పి, మహిళలు, విద్యార్థుకు నిర్భయంగా ముందుకు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియా వేదికగా కానీ,పని చేసే ప్రదేశాల్లో కానీ,పాఠశాల,కళాశాలల్లో మహిళలను ,విద్యార్థినులకు వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.మహిళలు ,విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే షీ టీం నెంబర్ 87126 56425 కి పిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. రాజన్నకు ఎంతో ప్రీతికరమైన కోడె మొక్కులు, తమ మొక్కుబడి కింద తల నీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**- అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం పెద్దపల్లి సర్కిల్లోని 4 మండలాల పరిధిలోని దాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపల్లి సర్కిల్ లోని పెద్దపల్లి, ధర్మారం, శ్రీరాంపూర్, ఓదెల మండలాలలో ఏర్పాటు చేస్తున్న 101 కొనుగోలు కేంద్రాలలో చేస్తున్న ఏర్పాటుల గురించి అధికాం^లు వివరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు,తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నా రు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమా ణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమె ంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరి స్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసర మైన హామాలీలు అందుబాటులో ఉండే లా చూడాలని అన్నారు. ధాన్యం కొన ుగోలు చేసిన తర్వాత వివరా లను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పి.ఏ.సి.ఎస్. సెక్రట రీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివి

## - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు:జీవి రామకృష్ణారావు

**సూర్య-మానకొండూర్**

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేవని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మానకొండూరు చెరువు కట్ట వద్ద మానకొండూర్ సీఐ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో ఎస్సై సంజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు.పోలీస్ సిబ్బంది ఎస్సై ఉండుంటి సంజీవ్ విగ్రహానికి సెల్యూట్ చేసి గౌరవ వందనం చేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు.సీ.ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని



విధుల్లో పునరంకితం అవుదామని తెలిపారు. జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ, మావోయిస్టుతో ముఖాముఖి తలబడి నక్సల్ తూటాలకు బలైన అమరుడైన మానకొండూరు చెందిన ఎస్సై ఉండింటి సంజీవ్ సేవలు మరువలేనివన్నారు.విధి నిర్వహణలో అసువులు బాసిన అమవీరులకు జోహార్లు తెలియజేశారు. దేశ భద్రతకుకై ప్రజల కోసం విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ, సత్యాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడే బాధ్యతగా ధైర్యంతో శత్రువులను తిప్పి కొట్టడం పోలీసుల త్యాగాలకు నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై నయిముద్దీన్, హెడ్ కానిస్టేబుల్లు మొగిలయ్య, రమణారెడ్డి,తిరుపతి, శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ శేఖర్ గౌడ్,ఉండింటి శ్యాంసన్, శంకరయ్య,అడపా శ్రీనివాస్,బొల్లం రామస్వామి, ఉండింటి ఆంజనేయులు,స్థానిక పోలీసులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై ఆయన సేవలను కొనియాడారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించాలి

### - సుందరగిరిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, ఇందుర్తి, రేగొండ, బొమ్మనపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ముద్దసాని రమేష్,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రమణారెడ్డి తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో కాజా మొయినుద్దీన్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320,సాధారణ వడ్లకు 2300,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమ్యశ్రీ, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,ఏపీఎం మట్టేల సంపత్,సంఘం డైరెక్టర్లు అందే స్వామి,తాళ్లపల్లి తిరుపతి,చిట్టుమల్ల శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి,కూతురు రవీందర్ రెడ్డి,ముద్రకొల రాజయ్య, పేరాల లక్ష్మి,మాచమల్ల లక్ష్మి,బండి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, గందె సంపత్ వివిధ క్లస్టర్ల ఏఈవోలు పంచాయతీ కార్యదర్శులు రైతు సోదరులు వివిధ పార్టీ ప్రతినిధులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## శాతవాహన వీసీని కలిసిన బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



శాతవాహన నూతన వీసీని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం శాతవాహన యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉమేష్ కుమార్‌ని శాలువా కప్పి పూల బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వీసీతో మాట్లాడుతూ యూనివర్సిటీ పరిదిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, బి.ఎడ్, ఎమ్.ఎడ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా రక్త దాన శిబిరం

**సూర్య, చొప్పదండి**



పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎస్ ఐ జి. అనూష ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ ముప్పిడి రాజ్ కుమార్, కరీంనగర్ సివిల్ హాస్పిటల్ డాక్టర్ ఉషారాణి సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు.పోలీసు సిబ్బంది,మండల ప్రజలు పాల్గొనగా 34 యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్, కరీంనగర్ వారికి అందించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పోలీస్ అమరుల సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు దారి ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని దేవాలయాలకు నూతన రహదారిపై పాతదారి సర్వే జరిపించాలని సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకుడు చీకట్ల లక్ష్మయ్య సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. చొప్పదండిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి హాజరైన కలెక్టర్కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. కాగా దీనిపై స్పందించిన కలెక్టర్ నవీన్ కుమార్ కు సర్వే చేసి రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

## శాతవాహన యూనివర్సిటీ నూతన ఉపకులపతిని కలిసిన వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాల చైర్మన్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ నూతన ఉపకులపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఉమేష్ కుమార్‌ని స్థానిక వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీకి ఉప కులపతిని నియమించడం ద్వారా డిగ్రీ విద్యలో నాణ్యమైన విద్యను అందించడానికి, విద్యార్థుల అభివృద్ధికి బాటలు పడతాయి అని చెప్పారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మారం**



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ధర్మపురి ఏమ్ ఎల్ ఎ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారంనాడు మండలంలోని నర్సింగపూర్, పత్తిపాక, మల్లపూర్, కమ్మరికణపేట, అబ్బాపూర్, కొత్తూర్ గ్రామాలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారిధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు మండల నాయకులతో కలిసి అయన ప్రారంభించారు. అయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వరి ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యన్ని తీసుకువచ్చి ప్రభుత్వం చెల్లించే మద్దతు ధర పొందాలని అయన కోరారు. రుణమాఫీ వర్తించని రైతులకు రుణమాఫీ జరిగేల చూసే బాధ్యత నేనే తీసుకుంటానని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 61 మంది కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక సింగిలవిండో అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు గగిరెడ్డి తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ రూప్లేనాయక్ కొత్త నర్సింహులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మేడవేణి తిరుపతి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన వెంకటేష్, సాయి చరణ్, విశాల్, సంతోష్, శివ, ఇజిగిరి,నితిన్ విద్యార్థులు ఎస్.జి.ఎఫ్ అథ్లెటిక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు.ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి,డైరెక్టర్ నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అలాగే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు పొందాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అకాడమీ పి.డి మహిపాల్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థిని, విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఘన్ముకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలేంద్ర శ్రీనివాస్, వీణవంక ఎంఈవో శోభారాణిలు విద్యార్థులకు షూ పంపిణి చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థిని, విద్యార్థులు షూ ధరించి పాఠశాలకు రాగలరని కోరారు. అనంతరం ఎంఈవో శోభారాణి మాట్లాడుతూ కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు దాదాపుగా ఒక కోటి రూపాయలు వెచ్చించి షూలు పంపిణీ చేశారని, కాబట్టి విద్యార్థులు చక్కగా చదువు నేర్చుకుని, విద్యావంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, రాజశేఖర్, పాపిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణం కోసం కలెక్టర్‌కు వినతి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో బస్టాండ్ సమీపంలో అసంపూర్తిగా నిర్మాణమైన భవనం స్థానంలో నూతన భవనం నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తునికి సమ్మయ్య తెలిపారు. గతంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి మధ్యలోనే వదిలి వేశారని అన్నారు. పాత కాంట్రాక్టును రద్దుచేసి కొత్తగా నిర్మాణం కోసం టెండర్లు పిలవాలని ఆ వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

## విలాసాగర్‌లో ఇంటింటికి బిజెపి సభ్యత్వం నమోదు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికీ తిరిగి ఆన్ లైన్ లో బిజెపి సభ్యత్వాలను నమోదు చేశారు. బిజెపి ఆన్ లైన్ లో సభ్యత్వంలో భాగంగా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో సోమవారం పోలింగ్ బూత్ అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సభ్యత్వ మండల కో ఆర్డినేటర్ ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, దేవులపల్లి నవీన్, ఎంగిలి ప్రభాకర్, ముంజల రాజేష్ తదితరులు గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ సభ్యత నమోదు చేయించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు.

## నవజాత శిశువు మృతదేహం లభ్యం పై అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం లభ్యం పట్ల హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు విచారణ జరిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో ఆసుపత్రిలోని వైద్యులను, సిబ్బందిని, అధికారులు ఒక్కొక్కరిగా విచారణ జరిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటన పట్ల ఎవరికి సమాచారం లేదు అనడం పట్ల వారు కొంత ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన పట్ల పూర్తి విచారణను వారు జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, వైద్యురాలు దీప, తహశీల్దార్లు కే. కనకయ్య, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్

**సూర్య మెట్‌పల్లి టౌన్ :-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లేందు లో జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి, హత్యాయత్నం చేసిన దుండగులందరిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్ల్యూజే ఐజేయు) అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు డిమాండ్ చేశారు. సుదర్శన్ పై దాడిని ఖండిస్తూ సోమవారం మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్ల్యూజే ఐజేయు) ఆద్వర్యంలో పట్టణంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి పై ధర్నా చేపట్టారు. సుమారు గంట పాటు జరిగిన ధర్నాతో ఇరువైపులా రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని ప్రెస్ క్లబ్ సభ్యులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జర్నలిస్ట్ పై దాడి



చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో పాల్గొన్నది ఏడుగురు అయితే ముగ్గురినే అరెస్టు చేశారని మిగతా నిందితులను కూడా అరెస్టు చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన, అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ లకు రక్షణ మాత్రం కల్పించడం లేదన్నారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా మహారాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, కోశాధికారి మక్సుద్, సంయుక్త కార్యదర్శి తరి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగేలా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సాజిద్, సభ్యులు దీకొండా మురళీ, పింజారీ శివ, మహ్మద్ అఫ్రోజ్, అలల రాజేష్, బొల్లం రాజు, హైమద్, ముత్యాల రమేష్, సాగర్, మహేందర్, యానం రాకేష్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో సుమారు 390 పశువులకు, సింగరావుపేట గ్రామంలో 170 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ ఈ వ్యాధి ప్రధానంగా వ్యాధిగ్రస్త జీవాల నుండి ఆరోగ్యమైన జీవాలకు సోకుతుందని, ఈ వ్యాధికి కారణమైన వైరస్ వ్యాధి గ్రస్త జీవాల లాలాజలంలో, విసర్జితాలలో ఉంటుం దని ఆయన అన్నారు. పశువుల రవాణా చేసే సమయంలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుం దని, వ్యాధి సోకిన పశువులలో జ్వరం 103 నుండి 105 %ఖీ% వరకు ఉంటుందని, నోటిలో మరియు కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయని, వ్యాధి సోకినపుడు చూడి పశువులు ఈడ్చుకు పోయే అవకాశం కూడా ఉంటుం దనీ, పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా నష్టం కలుగు తుంది. అశ్రద్ధ చేసినపుడు వ్యాధి ముదిరి పశువు చనిపోయే ప్రమాదం కూడా ఉందనీ, వ్యాధి గ్రస్త పశువులను వేరు చేసి యాంటీబ యాటిక్, అంటి ఇన్ఫ్లమేటరీ, బలపు మందులను పశు వైద్యుని చేత తగిన చికిత్స చేయించాలని ,మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు ఎలిగేటి రవీందర్, వెటరినరీ అసిస్టెంట్ కట్కం రమేష్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, తలారి బక్కయ్య, అనిల్ , పోచయ్య , రైతులు వెంకట సుబ్బారావు, వెంకటేశం, మందుల రాజాం, మందాటి కొమురయ్య, రాజేష్, రవి, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

### రుద్ర హెూమ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని శివాలయంలో రుద్ర హెూమం, అన్న సంతర్పణ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు, శివాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన వంతు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు మండ రమేష్, మహేందర్ గౌడ్, జగదీశ్వర్, రమేష్, రాజు, మచ్చ శేఖర్, నాగరాజు, గంగారెడ్డి, గోపాల్, గంగాధర్, శివ, రాజేష్, రాజీవ్, రాంరెడ్డి, భూమయ్య, నరేష్ దివాకర్, రాకేష్ నాయక్, శ్రీకాంత్, రవి వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# కరువు భత్యం వెంటనే విడుదల చేయాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు తెలంగాణ రాష్ట్రంలో బకాయిపడిన ఐదు విడతల కరువు భత్యంను వెంటనే విడుదల చేయాలని టి ఆర్ టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తు%శీ%గూరి సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాలలో జరిగిన సంఘ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 2022 జూలై మాసం నుండి ఇప్పటివరకు ఐదు విడతల కరువు భత్యం అందించాల్సి ఉందని తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలన మొదలైన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు కరువు బత్యం ప్రకటిస్తామని హామీ ఇచ్చినప్పటికి ఈ ఎన్నికల హామీని ఇప్పటికి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిఏలు విడతల చేయని పక్షంలో పోరుబాటకు ఉద్యోగులు సిద్ధపడతారని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు అన్నిటిని త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు, నాయకులు ఓదెల శేఖర్, గుండ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### ఆహారంలో ప్రతిరోజు 5 గ్రాముల అయోడైసిడ్ సాల్ట్ ఉండాలి

#### - జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్

**సూర్య జగిత్యాల**



మనం తినే ఆహారంలో ప్రతిరోజు 5 గ్రాముల అయోడైసిడ్ సాల్ట్ ఉండేటట్లు చూసుకోవాలని లేనిచో వాటి వలన వచ్చే దుష్ప్రభావాలకు లోను కావాల్సి ఉంటుందని జిల్లా వైద్యాధికారి డా. సమీయొద్దీన్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోల్ డే ను పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎండి సమీయుద్దీన్ అధ్యక్షతన సిబ్బందికి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ లోపం వలన గర్భస్రావం, మృత శిశు జననం , అసంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి , తక్కువ మానసిక మరియు శారీరక పెరుగుదల, గాయిటర్ , తక్కువ ప్రజ్ఞ లబ్ధి స్థాయి అనగా బుద్ధి మాంద్యత, మరుగుజ్జు తనం, తక్కువ అభ్యసన సామర్థ్యాలు వస్తాయన్నారు. తప్పనిసరిగా ఆహారం లో అయోడిన్ వాడవలనని సూచించారు. అయోడిన్ థైరాయిడ్ గ్రంథిలో కీలకంగా వ్యవహరించి , థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ లను స్రవించడంలో తోడ్పాటు అందిస్తాయి. దీని లోపం వలన హైపోథైరాయిడిజం హైపర్ థైరాయిడిజంవస్తుంది కావున ప్రజలందరూ అవగాహన పెంచుకొని అయోడిన్ లోపం వలన కలిగే దుష్ప్రభావాల నుండి కాపాడుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ హెచ్ హెూ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జైపాల్ రెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్లలోని వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఫోటో మార్ఫింగ్ చేసి రూ. 20 లక్షల లోన్

#### - ఫేక్ ఐడిలు సృష్టించి బ్యాంకులో రుణం పొందిన గుర్తు తెలియని వ్యక్తులు

#### - కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధిత రైతు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామానికి చెందిన ముంజల నారాయణ అనే వ్యక్తి ఐడీలు మార్చి 20 లక్షల లోన్ తీసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. 2018 లో ఓ ప్రైవేట్ బ్యాంకు లో నారాయణ ఆధార్ కార్డు లోని ఫోటో మార్ఫింగ్ చేసి ఓ వ్యక్తి లోన్ తీసుకున్నట్టు గుర్తించారు. ఆధార్ కార్డులో పేరు, డేట్ అఫ్ బర్త్, అడ్రస్ లను ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా లోన్ మంజూరు చేశారు. బాధిత రైతు తన సిబిల్ స్కోర్ తగ్గిందని ఇటీవల బ్యాంకుకు వెళ్లడంతో లోన్ విషయం వెలుగు లోకి వచ్చిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. అయితే ప్రతి ఐడి ని క్షుణ్ణంగా పరిశీలించి లోన్లు మంజూరు చేసే బ్యాంకు అధికారులు నకిలి ఐడిలతో లోన్ మంజూరు చేయడం జిల్లాలో చర్చానీయాంశంగా మారింది.

### లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..

**సూర్య మెట్‌పల్లి:-**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కంటి శిబిరంలో సుమారు 2 వందల మందికి రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారని. అవసరమైన వారికి రేకుర్తి కంటి ఆసుపత్రి లో శాస్త్ర చికిత్స నిర్వహించే ఒదుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారిని ప్రత్యేక వాహనంలో ఆసుపత్రికి తీసుకువెళ్లనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, జెడ్ సీ గడ్డం శంకర్ రెడ్డి, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గూడూరు తిరుపతి, కటుకం రాకేష్ ,దొంతుల ఆంజనేయులు, మట్టి భాస్కర్, ఇల్లెందుల వెంకటేష్, వెల్మల శ్రీనివాస్, ఆల్ రౌండర్ గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### నూతన భవన నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు..

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలోని పాత పద్మశాలి, శివ భక్త మార్కండేయ మందిరం స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు. పద్మశాలి సంఘం పట్టణ అద్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆద్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణలతో కళావారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి పూజ, మూలవిరాట్ విగ్రహాలకు రుద్రాభిషేకం తో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, గుంటుక గౌతమ్, అన్నం నాగరాజు, క్యాషియర్ బేతు భాస్కర్ పద్మశాలి సేవా సంఘం వార్డు సంఘాల అధ్యక్ష కార్యవర్గం పాల్గొన్నారు

### మాజీ మంత్రి పరామర్శ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రామబద్రుని పల్లె గ్రామానికి చెందిన అనంతుల చంద్రయ్య అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, కోరు కంటి రాజేశ్వరరావు, గాజుల గంగాధర్, సాయిని రవీందర్, బాల్సాని శ్రీనివాస్ , ముదం మల్లేశం, నాగుల రాజశేఖర్ గౌడ్, మడిగల తిరుపతి, పొనగంటి రాజయ్య, తదితరులు ఉన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 22 అక్టోబర్ 2024 5


# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..

## - రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ.. - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పది సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి రైతులను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపిస్తూ కొత్త డ్రామా ఆడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల లోపే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తుంటే అది చూసి తట్టుకోలేని బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలతో రైతులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో ఏడు విడుతలలో కనీసం యాభై శాతం మందికైనా రుణమాఫీ



చేయలేదని, మాఫీ చేసిన వారికి తిరిగి బ్యాంకులు రుణాలు ఇవ్వలేదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 51393 మంది రైతులకు 375.58 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు నెంబరు, ఆధార్ నెంబర్లు, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పుగా నమోదు కావడం వల్ల ఎవరికైతే రుణమాఫీ జరగలేదు వారి కోసం గ్రామాలలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారి వివరాలు వ్యవసాయ అధికారులకు అందజేయడం జరిగిందని అన్నారు. రైతు రుణమాఫీ పై జిల్లాలో ఏ గ్రామానికి లో అయినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఊరు, తేదీ ఖరారు చేస్తే తాను తప్పకుండా వస్తానని అన్నారు. రైతులకు సన్న వడ్లు పెట్టమని 500 రూపాయలు బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పి వడ్లను కటింగ్ పెట్టిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తుందినీ ఎద్దేవా చేశారు . రైతును రాజు చేసేది కాంగ్రెస్ పార్టీ అని రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. త్వరలోనే రైతులకు రైతు భరోసా సైతం అందజేస్తామని ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైస్ ఛాన్సలర్ ను సన్మానించిన సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కునారం గ్రామానికి చెందిన దండ రాజిరెడ్డిని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వనశాఖ వైస్ ఛాన్స లర్ గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఉద్యానవన శాఖ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డిని కలిసి హర్థిక శుభాకాంక్షలు తెలిపి హైదరాబాదులోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలోని జాఫరా?న్ పేట శివారులో కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం దండ రాజిరెడ్డి సహకారంతోనే ఏర్పాటు అయిందన్నారు. అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే దివంగత గీట్ల ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పరిశోధన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డి, గీట్ల ముకుంద రెడ్డిలు 2007 అక్టోబర్ లో వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు వరిపై పరిశోధన జరిపిన వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్నో వరి వంగడాలను తయారుచేసి కునారం పరిశోధన స్థానం నుంచి విడుదల చేసిన వరి విత్తనాలు సన్న వరి విత్తనాలు, దొడ్డు వరి విత్తనాలు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్ర, కర్ణాటక పలు రాష్ట్రాలలో కూనారం వరి వంగడాలు రైతులకు అధిక మొత్తంలో దిగుబడి వస్తుందన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ఏర్పాటుకు గిట్ల ముకుంద రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఈ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన వైస్ ఛాన్సలర్ దండ రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నాయకులు మార కిషోర్ , ముత్యం శంకర్ గౌడ్, దండ కొండాల్ రెడ్డి, రమణారెడ్డి, %ూణ% కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ కోర్టు ఏజీపీగా దూడం ఆంజనేయులు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులును నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య: 543 ద్వారా ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం దూడం ఆంజనేయులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు పలువురు న్యాయవాదులు ఆంజనేయులును అభినందించారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**సూర్య పెద్దపల్లి**



ఆర్థిక పరిస్థితులు సరిగా లేని మహిళలకు అవకాశాలు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా నెట్ మా పెద్దపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఫుడ్ ట్రాలీ టిఫిన్ సెంటర్ ను క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను గౌరవిస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా బ్యాంకు రుణాలను అందిస్తూ మహిళలు వ్యాపారాల్లో రాణించాలని మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం వారికి అండగా ఉంటుంద అన్నారు. అనంతరం టిఫిన్ సెంటర్ నిర్వాహకురాలు కొలిపాక సరితని ఎమ్మెల్యే అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మెప్మా డీఎంసీ సతీష్ ఎడిఎంసి మౌనిక మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**సూర్య పెద్దపల్లి**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని సోమవారం పెద్దపల్లి పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. బీజేవైఎం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ గారి సతీష్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ తో విద్యను అందిస్తున్న ప్రైవేటు కళాశాలలకు గత కొన్ని సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు ఇవ్వకపోవడంతో తాము కళాశాలను ఇక కొనసాగించలేమని చెప్పుతుండడంతో విద్యార్థుల యొక్క చదువులు మధ్యలోనే ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని బీజేవైఎం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి దిలీప్, పల్లె సదానందం, పర్స సమ్మయ్య , సందీప్,అక్క పెల్లి క్రాంతికుమార్, సంతోష్ ,విజయ్ , ఫహీమ్, వరప్రసాద్, యువ మోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి**



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న మాలల మహాపాద యాత్ర పోస్టర్ ను సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కట్టెకోల మధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహాపాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 25 నుండి డిసెంబర్ 1 వరకు భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి నవంబర్ 11 న పాదయాత్ర చేరుకుంటుందని పేర్కొన్నారు. పాదయాత్ర పెద్దపల్లి కి వస్తున్న సందర్భంగా మాల సోదరులు అధిక సంఖ్య లో హాజరై విజయవంతం చేసి హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గీసా రాజు, కాసార్ల సాంబ శివ రావు, మాదాసు చంద్రు, ప్రభాకర్, మహేందర్, అంబటి లక్ష్మి నారాయణ, కట్టెకోల రామ్మూర్తి, గంధం కుమార స్వామి, నగేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం కోసం స్థల పరిశీలన..

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతునిపేట గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం కోసం సోమవారం ఆర్డీఓ గంగయ్య , తాహశిల్దార్ రాజకుమార్ లు స్థలం పరిశీలించారు. కొనుగోలు కేంద్రం కోసం స్థలం కావాలని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఇటీవల నాయకులు కలిశారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఆర్డీఓ సర్వేయర్ తో భూమిని సర్వే చేయించగా అది అటవీ శాఖ భూమి అని తేలిపోయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గన్నమనేని తిరుపతిరావు, గన్నబోయిన మల్లేశం, పోలసాని సుధాకర్ రావు, గుర్రాల వాసు, తీగల సతీష్, మాధవరావు, పడాల చంద్రయ్య , మేకల లక్ష్మణ్, మేకల కుమార్ తదితరులు ఉన్నారు.

# రైస్ మిల్లు అనుమతి రద్దు చేయాలనీ వినతి

**సూర్య పెద్దపల్లి**



నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రైస్ మిల్ అనుమతిని రద్దు చేయాలని రామగిరి మండలం కల్వచర్ల గ్రామస్తులు సోమవారం ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణవేణి పాఠశాల ఎదురుగా గృహ సముదాయాల మధ్యలో రైస్ మిల్లు నిర్మిస్తున్నారని దానివల్ల తాము అనారోగ్యం పాలవుతామని అంతేకాక పాఠశాలలో చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే రైస్ మిల్ నిర్మాణం నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యాం పసాద్ లాల్ కు గ్రామస్తులు విన్నవించుకున్నారు. గ్రామస్తులు ప్రభాకర్, సదా శివ, సత్యనారాయణ, మల్లయ్య తో పాటు పలువురు ఉన్నారు.

# నాణ్యతలేని చేప పిల్లలు పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - వినతిపత్రం అందజేసిన మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి

**సూర్య మంథని**



నాణ్యతలేని చేప పిల్లలను పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పోతరవేణి క్రాంతి వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో ఫిషరిష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి గత శనివారం మంథని మండలానికి సంబంధించిన ఉచిత చేప పిల్లల పంపిణీ సందర్భంగా చిన్నసైజ్, నాణ్యత లేని చేప పిల్లలను పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకొని, గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న మంథని (%ఖ%8) సొసైటీ కి సంబంధించిన నూతన సభ్యత్వాలను త్వరగా తమకు అందించాలని రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ వినతి పత్రం అందజేశారు.

# లగ్గం ప్రీవ్యూ షో ప్రదర్శన

## - హాజరైన నిర్మాత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి - కంటతడి పెట్టించిన సినిమా
## - దర్శన్ థియేటర్లో ప్రదర్శన

**సూర్య కామారెడ్డి**

మానవ సంబంధాలు రక్తసంబంధాలు మనీతో కాకుండా ప్రేమ ఆప్యాయలతో ముడిపడి ఉంటాయని కట్టినట్టుగా లగ్గం సినిమా కథ ఉండడంతో పలువురిని కండతడి పెట్టించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని దర్శన్ థియేటర్లో లగ్గం ఈ సినిమా ఫ్రీ వ్యూ సోను ప్రదర్శించారు. ప్రముఖదర్శకుడు రమేష్ చెప్పాలా నిర్మాత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి లగ్గం సినిమా సోమవారం ప్రదర్శించారు. ప్రముఖ హీరో సాయి రోనాక్ హీరోయిన్ ప్రగ్యా నాగ్ర హీరో హీరోయిన్లుగా నటించిన లగ్గం సినిమా విడుదల కన్నా ముందు నిర్మాత వేణుగోపాల్ రెడ్డి థియేటర్లో ప్రదర్శించి సినిమాను కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించారు. ఈ ప్రాంతంలోనే సినిమా షూటింగ్ కూడా చేశారు. జనగామ చింతమడక హైదరాబాద్ ప్రాంతాల్లోనే సినిమా చిత్రీకరణ షూటింగ్ దాదాపు 80 శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 25న




సినిమా విడుదలవుతున్నట్లు తెలంగాణ భాష యాస భావనలతో కూడిన చిత్రీకరించడం పలువురిని ఆకట్టుకుంది. డబ్బు తోనే ముడి పడి ఉండదని రక్త సంబంధికుల మనవాసంబంధాలు ప్రస్తుత పరిస్థితుల్లో కండ్లకు కట్టినట్లుగా చిత్రీకరించారు సాఫ్ట్వేర్ ఉద్యోగుల కష్టాలను కండ్లకు కట్టినట్లుగా ఈ సినిమాలో ప్రదర్శించారు వ్యవసాయ యేసయ్య సంబంధించిన రైతు కుటుంబాలకు సాఫ్ట్వేర్ అంటేనే ఇష్టమై పెళ్లి సంబంధాలు కుదుర్చుకుంటున్న సమయంలో ఇలాంటి సినిమాలు ప్రజలకు కనువిప్పు కలిగే విధంగా వారిని ఎంతో ఆకట్టుకుంటున్నాయి. యదార్ధ గాథలను చిత్రంలో పొందుపరచడం సినిమా థియేటర్లలో ప్రేక్షకులు కంట తడి పెట్టించింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి సాఫ్ట్వేర్ అంటూ విదేశాలలో స్థిరపడి కుటుంబ బంధాలను దూ కనువిప్పు కలిగే విధంగా చిత్రం నిర్మించారు ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఆచారాలను సంప్రదాయాలను కళ్ళకు కట్టే విధంగా చిత్రం నిర్మించడం జరిగిం దన్నారు. ఈ చిత్రాన్నిప్రజలు తిలకించి విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డితో పాటు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం హిందూ ప్రియా కౌన్సిలర్రు, ప్రజా ప్రతినిధులు నాయకులుబీ బిపేట,దోమకొండ,కామారెడ్డి కి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని థియేటర్లో ఈ సినిమాని తిలకించారు.



# మహిపాల్ రెడ్డికి కీలక పదవి దక్కి న్యాయం జరిగేనా?

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరి మహిపాల్ రెడ్డికి కీలక పదవి దక్కి న్యాయం జరిగేనా? వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిర్మలాపూర్ గ్రామ పంచాయతి అనుబంధ గ్రామం అయిన సంద్రాలపల్లి గ్రామానికి చెందిన గోగూరి మహిపాల్ రెడ్డి. గతంలో వీళ్ళ తండ్రి తిర్మలా పూర్ గ్రామ పంచాయతి సర్పంచ్‌గా భాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంలో మహిపాల్ రెడ్డి వాళ్ళ తండ్రి అకాల మరణంతో వచ్చిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో పోటి చేసి విజయం సాధించారు. మహిపాల్ రెడ్డి తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ గా రెండు సార్లు గ్రామ ప్రజల మద్దతుతో విజయం సాధించి భాధ్యతలు నిర్వహించారు. తిర్మలాపూర్ సంగిల్ విండో చైర్మన్ గా పోటీ చేసి రైతుల మద్దతు తో గెలుపొంది సింగిల్ విండో చైర్మన్ గా భాధ్యతలు నిర్వహించారు. తిర్మలాపూర్ గ్రామ ఎంపీటీసీ గా పోటీ చేసి విజయం సాధించి భాధ్యతలు నిర్వచించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు గా భాధ్యతలు చేపట్టి నిర్వహించారు. మహిపాల్ రెడ్డి సతీమణి ఎంపీటీసీ గా పోటీ చేసి ప్రజల మద్దతుతో విజయం సాధించి భాధ్యతలు చేపట్టి నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సహకారంతో మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా భాధ్యతలు నిర్వహించారు. కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులుగా, పీసీసీ కార్యవర్గ సభ్యులుగా, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా, ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యవర్గ సభ్యులుగా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంత రాజకీయ అనుభవం ఉన్న మహిపాల్ రెడ్డి మొదటి నుండి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి శిష్యుడిగా, ప్రధాన అనుచరుడిగా కీలకంగా వ్యవహరించారు. చొప్పదండి నియోజక వర్గం



నుండి రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన మేడిపల్లి సత్యంకు అత్యంత సన్నిహితు డిగా నమ్మకంగా ఉంటూ గత ఎన్నికలలో చొప్పదండి నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి తన కున్న రాజకీయ అనుభవంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలుపు కోసం నియోజ కవర్గంలో తన వంతు కృషి చేసి ప్రధాన పాత్రను పోషించి కీలకంగా వ్యవహరించారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహిపాల్ రెడ్డికి స్వయంగా అనేక ఆఫర్లు వచ్చినప్పటికీ, చాలా మంది పార్టీ మారినప్పటికీ పార్టీ మారకుండా ప్రతి పక్షంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారు. అనేక ఆటు పోట్లను ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయినప్పటికి ఏ రోజు కూడా పార్టీ జెండాను పక్కన పెట్టలేదు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మహిపాల్ రెడ్డికి పూర్తి స్థాయిలో న్యాయం చేసి రాష్ట్ర స్థాయిలో లేదా జిల్లా స్థాయిలో సముచిత స్థానం కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ హైకమాండ్ మీదా పూర్తి నమ్మకం తో గోగూరి మహిపాల్ రెడ్డి, ఆయన అనుచరులు, కార్యకర్తలు కీలక పదవి దక్కి న్యాయం జరుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎదురుచూస్తున్నారు. కొడిమ్యాల మండలం, నియోజక వర్గం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిపాల్ రెడ్డి అనుచరులు ఇప్పటి వరకు మహిపాల్ రెడ్డికి సరయైన న్యాయం జరగలేదు పార్టీ లో ప్రభుత్వం లో సరియైన స్థానం దక్కలేదు అని అసంతృప్తి నీ వ్యక్తం చేస్తూ చర్చించకుంటు న్నారు. మహిపాల్ రెడ్డి నీ కేవలం మండల నాయకులు గా మాత్రమే చూడకూడదు అని గతంలో మహిపాల్ రెడ్డి నీ మండలానికి మాత్రమే పరిమితం చేయటం వల్ల పార్టీ గతంలో తీవ్రంగా నష్టపోయింది అని కార్యకర్తలు గుర్తు చేసుకుంటూ చర్చింకుంటున్నారు. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ హైకమాండ్,ప్రభుత్వ పెద్దలు, ఉమ్మడి జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గుర్తించి మహిపాల్ రెడ్డి కి పూర్తి స్థాయిలో న్యాయం చేసి ప్రభుత్వం లో పార్టీలో రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో సముచిత స్థానం కల్పించి ప్రజలమద్దతు, కార్యకర్తల మద్దతు ఉన్న మహిపాల్ రెడ్డి కి కీలక పదవి అందించి కాంగ్రెస్ పార్టీ నీ మరింత బలోపేతం చేయాలని సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి కి కీలక పదవి దక్కితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిపాల్ రెడ్డి అనుచరులు పార్టీ హైకమాండ్ ను కోరుతున్నారు. రానున్న రోజులలో కార్యకర్తలు, అభిమానులు కోరుతున్న విధంగా గోగూరి మహిపాల్ రెడ్డి కి కీలక పదవి దక్కి న్యాయం జరిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఇది కూడా రానున్న అతి కొద్ది రోజులలో జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ విధంగా స్థానిక ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కలిసి నిర్ణయం తీసుకొని మహిపాల్ రెడ్డి కి న్యాయం చేసి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# యువకుడి అదృశ్యం... కేసు నమోదు..

**సూర్య గంభీరావుపేట**

యువకుడు అదృశ్యమైన సంఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల మేరకు గంభీరావుపేట మండలం బరిగెలగూడెం కాలనీకి చెందిన బరిగెల బాబు (25) ఈ నెల 19న రాత్రి సమయంలో బయటకు వెల్లి మళ్లీ వస్తానని ఇంట్లో చెప్పి బయలుదేరి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. తన సోదరుడు బరిగెల సోమేశ్ సోమవారం రోజున పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

**సూర్య మల్లాపూర్**



కాసింత ఆలస్యం అయితే కైలాసమే అన్నట్లు మండలంలోని వాల్గోండా గోదావరిలో పెను ప్రమాదం తప్పింది. సోమవారం వేకువజామున ఇసుక కొరకు ట్రాక్టర్ డ్రైవర్, నలుగురు కూలీలు గోదావరిలోకి వెళ్లి ఇసుక నింపే క్రమంలో అకస్మాత్తుగా గోదావరి ప్రవాహ ఉధృతి పెరగడంతో గోదావరి నుండి ఒడ్డుకు వేగంగా ఈది ప్రమాదం నుండి డ్రైవర్, కూలీలు తృటిలో తప్పించుకున్నారు. కాని ట్రాక్టర్ పూర్తిగా నీట మునిగిపోయింది దీంతో విషయం తెలుసుకున్న గ్రామస్థులు జేసిబి సహాయంతో ట్రాక్టరును బయటకు తీసే ప్రయత్నం చేసారు ఇంజన్ బయటకు రాగా ట్రాలీ గోదావరిలోనే కొట్టుకుపోయింది. శ్రీరాంసారగ్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసిన విషయం తెలియక ప్రమాదం వాటిల్లిందని అధికారులు గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



సోమవారం రోజున పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా 8వ కాలని టీవీఎస్ ఎన్జీవోస్ చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం లో 35 మంది ఏర్పాటు చేయడం జరిగింది అలాగే విధి నిర్వహణలో తమ పాణం కోలిపోబున పోలీస్ కుంటుంబలకు నివాళి ఆరిపించారు ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ఇరికి మహేష్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటీ రాజేష్, మారేలి రాజిరెడ్డి, మందల కిషన్ రెడ్డి, యాదగిరి తిరుపతి, చక్ర పాణి, ఆకుల శశీకుమార్, తిరుపతి రెడ్డి, అనుమ రాములు, ఇరికి రాజేశ్వరి, అవినాష్, సారయనాయక్, కుమార్ సిటికేబ్ల్, కులం రమేష్, అంకం కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని పోలీస్ అమర వీరులు నివాళీ ఆరిపించారు.

# దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల దేవాలయాల్లో పలు దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లికి చెందిన వడ్లూరి నాగరాజు ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు పట్టణ సిఐ వేణుగోపాల్ తెలిపారు. నిందితుడు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనా లు చేసినట్లు వివరించారు. నిందితుని వద్ద రూ 3500, రాగి బిందె, 2 రాగి ప్లేట్స్, 2 రాగి కలశ చెంబులు,1 శటగోపం,1 ఇత్తడి గంట,2 ఇత్తడి హారతి ప్లేట్స్, 1 మంగళ హారతి ప్లేట్,1 అమ్మవారి చీర,1 త్రిశూలం చిన్నది,1 అమ్మ వారి చెరుకు గడశూలం,1తువ్వాలు,3 రెడీమేడ్ హారాలు,1 దేవుని వెండి కన్ను,2 అమ్మవారి వడ్డనాలు, మొత్తం విలువ 20,000 స్వాదీన పరచుకున్నామన్నారు.

# బొగ్గు నాణ్యత ప్రమాణాలను పెంచే దిశగా చర్యలు చేపట్టాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలు బొగ్గు నాణ్యత ప్రమాణాల ను పెంచే దిశగా చర్యలు చేపట్టాలని కార్పొరేట్ క్వాలిటీ జిఎం అయినాల రవికుమార్ అన్నారు. ఆర్జీ-1 డివిజన్ పరిధిలోని ఓసిపి-5 ప్రాజెక్టును ఆయన సందర్శించారు. క్వారీ, ఫీడర్స్, సిఎస్పి, పని స్థలాలు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జిఎం డీ. లలిత్ కుమార్, ఆర్జి రీజియన్ క్వాలిటీ జిఎం బైద్య, క్వాలిటీ డీజీఎం సాయి ప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్, ఎస్ఓఎమ్ డి.రమేష్ బాబు, అఫీషియటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్ర మౌళి, క్వాలిటీ అడిషనల్ మేనేజర్ రవి, ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ గంధం రాములు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో జర్నలిస్టులు డప్పుల కరుణాకర్, నరేష్‌ల తల్లి దేవవ్వ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరి వెంట నాయకులు మాజీ సర్పంచ్‌లు కదిరే శ్రీనివాస్, రాములు నాయక్, మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంగళ తిరుపతి మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ మహేష్‌లు తదితరులు ఉన్నారు.

# మా భూమి మాగ్గవాలె.....

- పట్టా ఉన్నా పరేషాన్ జేస్తున్నరు - బంధనకల్ తురక కాశీల ఆవేదన
- జ్యూట్ మిల్లు అంటూ ఓసారి - డబుల్ ఇండ్లు కడతామంటూ మరోసారి
- మానసికంగా ఇబ్బందులు - పేదలపై పెద్ద కన్ను పడిందని అనుమానం
- బంధనకల్ తుర్క కాశిల ఆవేదన



**సూర్య, ముస్తాబాద్**

తమ పేదరికాన్ని దృష్టిలో ఉంచుకొని గత 40 ఏళ్ల క్రింద ప్రభుత్వం తమకు సాగు కోసం ఇచ్చిన భూమిని తమను సాగు చేసుకోనివ్వ కుండా గత నాలుగేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నందున తమ భూమి తామే సాగు చేసుకుంటామని తుర్కకాశీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ముస్తాబాద్ మండలం బంధనకల్ (వెంకట్రావుపల్లి) గ్రామములోని మోహినికుంట రోడ్డును ఆనుకొని ఉన్న 16 ఎకరాల తుర్క కాశీల భూమిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతూ తురక కాశీలు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు.ఈ క్రమంలోనే సోమవారం తాసిల్దార్ సురేష్ ను కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము రాళ్లు కొట్టుకొని జీవించే పేదరిక సమస్యతో ఇబ్బందులు పడుతున్న తీరును చూసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తమకు సర్వేనెంబర్ 798 లో షేక్ మదర్, సయ్యద్ ఖాసిం, చిన్న మొహీనుద్దీన్, సయ్యద్ సిలార్, సయ్యద్ మదీనాభి, ఎండి ఖాసిం బీ, సయ్యద్ హుస్సేన్ (పట్టా రాలేదు), సయ్యద్ చిన్న సిలార్ కు ఒక్కొక్కరికి 2 ఎకరాల చొప్పున అసైన్డ్ పట్టా ఇచ్చారు.అందుకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు సైతం ఉన్నవి.సదరు భూమికి రైతుబంధు డబ్బులు కూడా వస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో గత నాలుగేండ్ల క్రితం నుంచి సదరు భూమిలో తమను దున్నుకోని వ్వకుండా కొనుగోలు కేంద్రానికి వినియోగి స్తున్నారని కొనుగోలు పూర్తయిన పిదప కూడా తాము దున్నుకునే అవకాశం లేకుండా అడ్డుకుంటున్నారని ఆవేదనగా తెలిపారు.గతంలో అక్కడ 82 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా అందులోని కేవలం తమ భూమిలోనే 16 ఎకరాలు జూట్ మిల్లుకు ఇస్తున్నారని ఒకసారి, డబల్ బెడ్ రూమ్ లకు ఇస్తున్నారని మరోసారి ప్రచారం చేస్తూ తమను కొందరు మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కడుపేదరికంలో ఉన్న తమ భూమిని ఫ్యాక్టరీ లకు, డబల్ బెడ్ రూముల కు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇవ్వవద్దని వేడుకు న్నారు. వరి ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే తమ భూమిలో ఎలాంటి కొనుగోలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. దీంతో ఎస్సై గణేష్, తాసిల్దార్ సురేష్ తమ సిబ్బందితో బంధనకల్ కు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. అనంతరం కొనుగోల్లు పూర్తయిన పిదప తురక కాశీలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తురక కాశ రాష్ట్ర ప్రధాన సయ్యద్ షరీఫ్, లీగల్ అడ్వైజర్ సయ్యద్ యామి న్ భాష,ఉపాధ్యక్షులు షాదుల్,జిల్లా అజీజ్,జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా,ఇమామ్, ఇస్మాయిల్, కాసిం,హుస్సేన్,చంద్,ఇబ్రహీం,తుర్క కాశీలు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తిగా పోలీసులు జాతి సేవకు పునరంకితం కావాలి

**-పోలీసు అమరుల కుటుంబాలకు నిత్యం అండగా ఉంటాం -రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**

పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని జాతి సేవకు పునరంకితం కావాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీసులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం రామగుండం కమిషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి సీపీ శ్రీనివాస్ తో పాటు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డీసీపీ చేతన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పోలీసు గౌరవవందనం తీసుకుని, వివిధ సంఘటనలో ఉగ్రవాదులు, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థూపం వద్ద నివాళి ఘటించారు. ఈ సందర ్భంగా సీపీ మాట్లాడుతూ సమాజం కోసం, దేశం కోసం రేపటి తరాల భవిష్యత్ కోసం ప్రాణత్యా గాలు చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమా జంలో ఎవరికి, ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది పోలీసులే అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక



సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుందని, 1959 అక్టోబరు 21న భారత్-చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగా న్ని ఆక్రమిం చేందుకు చైనా రక్షణ బలగా లు యత్నించాయని, ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీ.ఆర్.పీ.ఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వహించిన సందర్భాన్ని వివరించారు. అక్సాయ్ చిన్ ప్రాంతం లోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ.ఆర్.పి.ఎఫ్ జవాన్లు అమరులయ్యారని, భారత దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భం అక్టోబ ర్ 21 అని గుర్తు చేశారు. వీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళి ఘటించడం జరుగుతుందని తెలిపారు. పోలీ సులు లేని సమాజాన్ని ఊహించలేం అని, వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర అని, మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగం అజరావ ురం అని అన్నారు. అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని సీపీ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుం బాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థి తులు, వారి యొక్క సమస్య లను అడిగి తెలుసు కోవడంతో పాటు వాటి పరిష్కారానికి సాధ్యమై నంత త్వరగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అమర వీరుల కుటుం బాలకు జ్ఞాపికలను అందించారు. ఇంకా ఈ కార్యక్రమం లో రామగుండం కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి.కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటే శ్వర్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు తదితలతో పాటు రెండు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, పోలీసు అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

**- ప్రజావాణి ఫిర్యాదులు : 46 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే అర్జీలను ఆలస్యం కాకుండా వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డిలతో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం



కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య గన్నేరువరం**



రైతులు తమ పంటను తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోకుండా.. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, టీ సేర్ప్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో గునుకుల కొండాపూర్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్.. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే కవంపల్లి సత్యం మాట్లాడుతూ.. రైతులు తమ పంటను ఆరబెట్టుకొని.. తప్ప, తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ అజయ్ కుమార్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో కిరణ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మాట్లాడుతూ రుద్రంగి జూనియర్ కళాశాల ను ఒకప్పుడు గ్రామ కమిటీ అభివృద్ధితో కళాశాలను నడిపించామన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చందుర్తి ఒకే మండలంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంజూరు చేయడం జరిగిందన్నారు. తాను ఈ కళాశాలకు కమిటీకి జనరల్ సెక్రెటరీగా విధులు నిర్వహించామన్నారు ఈ కళాశాలకు తనకు ఎనలేని అనుబంధం ఉందన్నారు. త్వరలోనే కళాశాలలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కళాశాల పహరి నిర్మాణం తో పాటు మొదటి అంతస్తులోని మరమ్మత్తులకు విధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు. బోరుబావికి రెండు రోజుల్లోగా విధులు మంజూరు చేసి పనులు పూరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, డీసీసీ కార్యదర్శిలు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, తర్రె లింగం నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, గుగ్గిళ్ళ వెంకటేష్, గంధం మనోజ్, కొమిరె శంకర్, పూదరి మహిపాల్ దాసరి గంగరాజం, గంగాధర్, అరవింద్, సన్నీ తోపాటు కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య - సుల్తానాబాద్**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మండలంలోని చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్ల , దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో రైతుకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి

:- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ తో పాటు మండలంలోని రుక్మాపూర్ , కొలిమికుంట, భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని రైతాంగం ఇబ్బంది పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.సన్న రకం వడ్లకు 2320 మద్దతు ధర పై 500 రూపాయలు అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామన్నారు.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు లక్ష్మీ కిరణ్,మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,ప్యాక్స్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి,వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, డీసీఓ రామానుజాచార్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,ప్యాక్స్ సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ ఎన్‌పిడిసిఎల్‌ఏగా అశోక్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల ఎన్పీడీసీఎల్ సబ్ స్టేషన్ ఏఈగా నాల అశోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సబ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, లైన్ ఇన్ ఇన్స్పెక్టర్ ఓ.సత్యనారాయణ రావు సైతం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజేంద్ర కుమార్ పోత్కపల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో జూలపల్లి మండలం నుండి అశోక్ కమాన్ పూర్ కు బదిలీపై వచ్చారు. అలాగే ఇరువురాళ్ల రవి వర్మ గోదావరిఖని బదిలీ కాగా ఆయన స్థానంలో పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం నుండి శ్రావణ్ కుమార్ బదిలీపై వచ్చారు. అలాగే లైన్ ఇన్ స్పెక్టర్ మతిన్ ఎన్టిపిసి కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఓ సత్యనారాయణ అల్లూరు నుండి కమాన్ పూర్ వచ్చారు. మీరు ముగ్గురు సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. కాగా వీరికి లైన్మెన్ ఓదెలు, నాగరాజు, శ్రీనివాస్, జలపతి, బోస్ కుల చంద్రమౌళి, ధరం సింగ్, వెంకటస్వామిలు శాలువాతో సత్కరించి పూల బోకే అందజేశారు.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకునే

## వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పార్టీ భూత శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నిన్నటి రోజున నిరసన బిఆర్ఎస్ నాయకులు గతం మరిచి నిరసన తెలుపుతున్నారని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాననీ చెప్పి... రేవంత్ రెడ్డి చేశాడు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని నెరవేర్చుకుంటూ వస్తూ ఉన్నాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఇష్టాన్ని చెప్పి మోసం చేసింది. బీసీలకు బీసీ బంధాన్ని చెప్పి విడతల వారీగా ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం వీర్నపల్లి మండల కేంద్రాన్ని ఎంపీ వినోద్ కుమార్ దత్తకు తీసుకొని ఏమి అభివృద్ధి చేశాడు అని ప్రశ్నించారు .గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన వాటర్ ట్యాంక్ ని దానికి కలర్ వేసి మా టిఆర్ఎస్ ప్రభుత్వం కరించినట్లుగా వ్యవహరించారు. ఐదు సంవత్సరాలు పాలన చేశారు. కానీ వీర్నపల్లి మండల కేంద్రానికి సరైన రోడ్డు మార్గం కూడా ఏర్పాటు చేయలేదు మా ప్రభుత్వం వచ్చాక రోడ్డు కూడా నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఇలాంటి అనిత వాక్యాలు మా రేవంత్ రెడ్డి పై చేస్తే ఊరుకునేది లేదని మా కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాముల నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, చంద్రమౌళి, తుడుము రవీందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు లెంకల రాజు, మదన్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్ , సీనియర్ నాయకుడు కాంతయ్య , సోషల్ మీడియా కన్వీనర్ పాటి దినకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కల్వలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**సూర్య సుల్తానాబాద్**

మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చిన్నకల్వల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎరుకొండ రమేష్, గ్రామ కార్యదర్శి రణధీర్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

**సూర్య మంథని**



పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద 64 వ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మంథని ఎస్సై డి రమేష్ , సిబ్బంది ఘనంగా నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో, విధి నిర్వహణలో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీస్ అమరుల సేవలను జాతి ఎన్నటికీ మరువదని, అమరుల స్ఫూర్తితో పోలీసు ఉద్యోగులు తమ విధి నిర్వహణకు పునరంకితమై ముందుకు సాగాలని, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. సంఘవి ద్రోహశక్తుల చేతిలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన పోలీసు అమరవీరులకు జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని స్టేషన్ ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఏ ఆర్ పోలీసులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత,

## ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శ.

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## నీట్‌లో సత్తా చాటి ఎంబీబీఎస్ సీట్ సాధించిన యువకుడు

..సియాసత్ గ్రూప్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి మెడికో అవార్డ్

**సూర్య మెట్‌పల్లి టౌన్**



మెట్‌పల్లి పట్టణానికి చెందిన షేక్ సాజిద్ పాషా(మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యుడి) కుమారుడు షేక్ సాలిక్ పాషా నిజామాబాద్ లోని షహీన్ కాలేజీలో నీట్‌లో సత్తా చాటి ఎంబీబీఎస్ సీట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సిద్దిపేట్ లో సాధించిన సందర్భంగా హైదరాబాద్ సియాసత్ గ్రూప్ ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వారి మెడికో అవార్డ్ సియాసత్ గ్రూప్ ఆఫ్ హెూనాబ్లే ఎమ్మెల్సీ,సియాసత్ న్యూస్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్,ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ లతీఫ్ ఖాన్ హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సియాసత్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఏఎంసి డైరెక్టర్‌కు చిన్ననాటి మిత్రుల సన్మానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగ పేటకు చెందిన మాజీ ఉప సర్పంచ్ రామడుగు రవి ధర్మపురి ఏఎంసి డైరెక్టర్‌గా ఎన్నిక కాగా తన 2001 ఎస్ఎస్సి మిత్రులు కలిసి తోటి మిత్రున్ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వెంకటేష్, రవి, శేఖర్, రాజు కుమార్,సతీష్, తిరుపతి, సంపత్, ప్రభాకర్, మహేందర్ పూర్ణచందర్,గంగమల్లయ్య, జగన్ శ్రీనివాస్, పద్మ, సంధ్య, సుజాత అరుణ, శ్రీలత, శైలజ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షానికి నేలవాలిన వరి పంట

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంతాళ్ల ధర్మారం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి వరిపంట నేల వాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 100 ఎకరాల్లో పంట పొలాలు నేలకోరిగాయి. కావున అధికారులు నివేదిక తయారు చేసి ప్రభుత్వ నుండి నష్ట పరిహారం ఇప్పించవలసిందిగా రైతులు వేడుకుంటున్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి

**సూర్య- కోరుట్ల**




కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి షణ్ముఖ తేజ అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ క్రీడలలో మొదటి స్థానం కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ, స్కూల్ కారస్పాండెంట్ మనోజ్ కుమార్లు తెలిపారు. ఈ సందర్భంగా షణ్ముఖ తేజను ప్రిన్సిపల్ గంగాధర్, పి ఈ టి లు గౌతమి ,అనసూయ నరహరి తో పాటు విద్యార్థులు అభినందించారు.

## నాలుగవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలకు మాజీ సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేసిన 100 కోట్ల బకాయిలను వెంటనే సర్పంచులకు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిరిసిల్లలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద తాజా మాజీ సర్పంచులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సిపిఐ, బిజెపి పార్టీలు మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే సర్పంచులు రిలే నిరాహార దీక్షలకు కూర్చోవడం చాలా బాధాకరమన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి చితికి పోయిన సర్పంచులు చాలామంది ఉన్నారని అన్నారు.సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దీక్షలలో ముస్తాబాద్,ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాలకు చెందిన మాజీ సర్పంచులు కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య,ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి, కార్యదర్శిలు వెంకట నరసింహారెడ్డి, పడిగల రవీందర్,గాండ్ల సుమతి,చల్ల నారాయణ, గున్నాల లక్ష్మణ్,తాడేపు ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది ప్రజాపాలనే కాదు టైం పాస్ పాలనకే పరిమితం

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

సూర్య, ఇల్లంతకుంట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ చెబుతూ టైం పాస్ పాలనకే పరిమితం అయిందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేసి , 15వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం చేతులు ఎత్తేసిందని , దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులకు భరోసా పోయిందన్నారు.కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు ప్రజలందరికీ అర్థమైందని, ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , వారందరినీ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం చేయడానికి పార్టీ శ్రేణులు సమిష్టి కృషి చేయాలన్నారు . ముఖ్యంగాకాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేస్తే అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని 300 రోజులైనా ఆరు గ్యారంటీలను అమలు చేయకపోవడంతో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రపరిస్థితి నానాటికి దిగజారుతుందన్నారు. పది నెలల్లో 80 వేల కోట్ల అప్పుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ప్రభుత్వాలు ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మారుస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు నుంచి ఇప్పటిదాకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారని కానీ వాటిలో ఒకటి కూడా అమలులోకి రావడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్,నాగసముద్రాల సంతోష్,బత్తిని స్వామి,అమ్ముల అశోక్,భూమల్ల అనిల్, బత్తిని సాయగౌడ్,తిప్పరాపు శ్రవణ్, కొలనూర్ ముత్తాక్క,చిమ్మనిగొట్టు శ్రీనివాస్, మ్యాకల మల్లేశం,రొండ్ల మధుసూదన్ రెడ్డి,బొల్లం సాగర్, భూమల్ల ప్రశాంత్, జనగాం రాజు, మంద మధు,చదువలా రవి, జంగటి అజయ్, బత్తిని ప్రశాంత్,సాగర్ లు ,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగ ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలి

సూర్య వేములవాడ



వేములవాడ పట్టణ పరిధిలో గల మటన్ మార్కెట్ ఏరియాలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలను దొంగలించాడని, అట్టి వ్యక్తిఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని సీఐ తెలిపారు. అట్టి వ్యక్తి వయసు 35 - 40 సంవత్సరాలు మధ్యలో ఉండి చామన చాయ రంగు కలిగి ఉండి, నలుపు రంగు డబ్బాలు షర్ట్ ధరించి, గోధుమ రంగు ప్యాంటు ధరించి పాక్షికంగా వికలాంగుని మాదిరిగా నడుస్తున్నాడని పేర్కొన్నారు. అట్టి వ్యక్తి వివరాలు, ఆచూకీ కానీ తెలిపిన వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రూ.5000 పారితోషకం ప్రకటించినట్లు వెల్లడించారు. ఎలాంటి వివరాలు తెలిసినావేములవాడ టౌన్ సీఐ - 8712656413, టౌన్ ఎస్ఐ 8712580413 ఫోన్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలి

సూర్య వీర్నపల్లి



ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరారు. వీర్నపల్లి మండల కేంద్రంలో చలో సిరిసిల్ల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభ ఈ నెల 23 న సిరిసిల్లలో నిర్వహించబడును . సభకు వేలాదిగా మాదిగ మాదిగ ఉపకలాల ప్రజలు ఇంట్లో ఉన్నా వారు ప్రతీ ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కటుకురి సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజయ్య,నాయకులు శంకర్, చంద్రయ్య, రాజం, బాబూ, రాజాం, బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాలలో దోపిడీని అడ్డుకోండి

### -తహసిల్దార్ మునిందర్‌కి వినతి పత్రం

సూర్య మల్యాల..



మీసేవ కేంద్రాల లో అధిక చార్జీలు వసూలు చేస్తున్న దోపిడీని అడ్డుకోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మునీందర్‌కి వినతి పత్రం అందజేశారు మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రజల వద్ద నుండి ఇష్ట రీతిగా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు. అలాగే మీ మీసేవ కేంద్రాల లో ధరల పట్టిక ఏర్పాటు చెయ్యాలి మీ సేవ కేంద్రాలను అధికారులు పర్యవేక్షించి కేంద్రాలపై చట్టపర చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ల హరినాథ్ కట్కం వినయ్ పాల్గొన్నారు.

## రైతు ఆమోదయోగ్యమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య వేములవాడ



వేములవాడ రూరల్ మండలం మర్రి పల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూరైతు ఆమోదయోగ్యమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.రైతులకు అనుగుణంగా ఉండేందుకు ప్రస్తుతం వేములవాడలో కొనసాగుతున్న మార్కెట్ యార్డ్ ను మర్రిపల్లిలో ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న విశాలమైన స్థలంలోకి మార్చేందుకు రెవెన్యూ , ఇంజనీరింగ్, మార్కె టింగ్ తదితర శాఖల అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.రైతుల తో పాటు సామాన్య ప్రజలు, క్రీడాకారుల అవసరాల కోసం వ్యవసాయ మార్కెట్ కు అనుసంధానంగా వేములవాడలో ఉన్న మిని స్టేడియం వలే ఇక్కడ విశాల విస్తీర్ణంలో మినీ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ప్రజా అవసరాలు తీర్చేలా భూములు అభివృద్ధి చేసేందుకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతామన్నారు.భూమిని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై అధికారులతో చర్చించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

## మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలి

### - ఎంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్

సూర్య వేములవాడ



సిరిసిల్లలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ నెల 23న జరిగే మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని ఎంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్అన్నారు. సోమవారం వేములవాడ గ్రంథాలయం వద్ద కరపత్రం ఆవిష్కరించారు.దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవసా ధ్పకులు మందకృష్ణ వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఏర్పడి 30 సంవత్సరాలు ఉద్యమ చేస్తూ ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్, గుండా థామస్జ్ బొడ్డు రాములు, బహుజన సేన నాయకుడు జింక శ్రీధర్, ఎల్లన్న, బుచ్చయ్య, మనోజ్ కుమార్, నారాయణ, తిరుపతి, బాబు, శంకర్, యాకూబ్, భాస్కర్, ప్రసాద్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి సన్మానం

సూర్య వీర్నపల్లి



గర్జనపల్లి గ్రామంలో ఇటీవలే వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం ఎస్ జి టి సాధించిన ఉమ్మడి మద్దిమల్ల లోని బంజారు గ్రామ వాస్తవ్యులు కన్నం జనార్ధన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమరయ్య మాట్లాడుతూ. యువత సన్మార్గంలో ప్రయాణించి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అన్నారు. పోటీ పరీక్షలపై దృష్టి పెట్టి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు మానువాడ ప్రశాంత్, బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, పి ఈ టి మానువాడ జగన్మోహన్, మానువాడ సామ్యేలు తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

సూర్య, ఇల్లంతకుంట



మండలం లోని గాలిపల్లి గ్రామానికి చెందిన ఖండోజీ గారి వంశీ (19) అనే యువకడు అప్పులు తీర్చేందుకు విదేశాలకు వెళ్లేంధుకు అప్పు ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడి మృతి చెందినట్లు ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మృతుడు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంటి వద్దే ఖాళీగా వుంటూ ఇటీవలే ఇంటి అప్పులు 3.లక్షలు ఉండగా ఎలా తీర్చేది అని పాసుఫోర్ట్ తీసినాడు. విదేశాలకు వెళ్లేందుకు 1లక్ష పెట్టెంధుకు అప్పు ఎవరూ కూడా ఇవ్వకపోవడం తో మనస్తాపం చెంది సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి తలుపులు వేసుకొని ఇంట్లోనే దులానికి ఉరివే సుకొని ఆత్మహత్య కు పాల్పడినట్లు మృతుని తల్లి రేవతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బీరప్ప గుడిలో చెట్టు కొమ్మలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - పోలీస్ స్టేషన్‌లో యాదవుల పిర్యాదు

సూర్యా వేములవాడ:

5 వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో యాదవుల కులదైవం బీరప్ప గుడిలో చెట్టు కొమ్మలను జేసీబీతో తొలగింపజేయడంతో యాదవ కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో చెట్టు కొమ్మలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని వేములవాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ సభ్యులు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మర్రిచెట్టు కొమ్మలు తొలగించారని మండిపడ్డారు. ఎన్నో ఏళ్ల చరిత్ర గల చెట్టుకు తొలగించడంతో బీరప్ప గుడి పేరుప్రతిష్టలకు భంగం కలిగించారని వాపోయారు. చెట్టు కొమ్మలు తొలగించాలంటే శాస్త్ర ప్రకారం పూజలు నిర్వహించాలని, కానీ ఇష్టానుసారం చెట్లు తొలగించడం అపచారం అని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుల సంఘం సభ్యులు. గీస మల్లయ్య. లింగంపల్లి శ్రీనివాస్. లక్కం మహేష్ కొండవేని కిషన్ నేలవేణి కొమురయ్య. లక్కం వెంకటి. జక్కుల మహేష్ యాదవ కులస్తులు డిమాండ్ చేశారు.

## ఉత్తమ ప్రతిభతో రికార్డ్‌లో చేరిన "వాణినికేతన్" ఉపాధ్యాయుడు

సూర్య ఇల్లంతకుంట



పచ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19,20 న నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితి కళా జాతరలో ఉత్తమ ప్రతిభ ను చాటి ఇల్లంతకుంట వాణినికేతన్ హై స్కూల్ లో పని చేస్తున్న ముస్కానిపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు తునికి తిరుపతి కి టాలెంట్ బుక్స్ ఆఫ్ రికార్డులో చేరి చోటు దక్కించుకున్నాడు.కవితా గానం,అల్లూరి సీతారామారాజు ఏక పాత్రభినయం చేసి అత్యుత్తమ కళాప్రదర్శన ఇవ్వడం జరిగింది. అందులకు శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమాపతి, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి పార్థసారథి లు ప్రశంసిస్తూ సన్మానం చేశారు. అమేజింగ్ వరల్డ్ బుక్ రికార్డ్ ఇంటర్ నేషనల్ మార్వేల్ బుక్ ఆఫ్ రికార్డు, కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్ లలో తిరుపతి పేరును నమోదుకు ధ్రువీకరణ ఇస్తున్నట్లు కత్తిమండ ప్రతాప్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. తిరుపతి ఆనందం వ్యక్తం చేశారు. ముందు ముందు మరీన్ని రాష్ట్రాల్లో తన ప్రతిభ చాటాలనికోరారు.సంస్థ వారికి తిరుపతి కృతజ్ఞతలు తెలి పారు.వాణినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ నిధి,ల తో పాటు ఉపాధ్యాయ బృందం స్కూల్ ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు.

# ప్రతి ఉపాధ్యాయుడు ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి

## - ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాలు , పెద్దకల్వల, పెద్దపల్లి పట్టణము, పరిసర గ్రామాలు , సుల్తానాబాద్ పట్టణము తదితర ప్రాంతాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు పర్యటించారు. ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేదు. పెద్దపల్లి జిల్లాలో 130 ప్రైవేట్ పాఠశాలలున్నాయి, ప్రతి గల్లీలో ఉన్నటువంటి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి. అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు. మీ అందరికి కూడా నా వాయిస్ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీ గా గెలిపించి పెద్దల సభకి పంపించినట్లయితే నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా నిరుద్యోగ భృతి, జాబ్‌క్యాలెండర్ సత్వర నియామకాలు, చేపడతానని హామీ ఇస్తున్నాను అని అన్నారు. గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఎందుకంటే ఎంతోమంది పేద విద్యార్థులు విద్యా ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు ప్రిపేర్ అవవలసిన అవసరం ఉంటుంది అందరూ కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసి పుస్తకాలు కొనలేరు కాబట్టి ప్రతి లైబ్రరీలో కూడా వేలాది పుస్తకాలని వారికి అందుబాటులోకి తీసుకొచ్చి ఉచితంగా చదువుకొని ఉన్నత విద్యను ఉద్యోగాన్ని పొందే విధంగా సహకరిస్తానని తెలియజేశారు. అలాగే స్టడీ సెంటర్స్ కూడాఏర్పాటుచేసి రిసోర్స్ పర్సన్స్ ద్వారా క్లాసెస్ చెప్పించి, మంచి ఉద్యోగాలు పొందేలా నిరుద్యోగులకు సహకరిస్తానని తెలియజేశారు అనేక ప్రైవేటు విద్యాసంస్థలను, ప్రభుత్వ గురుకులాలను, మోడల్ స్కూల్ లను కలిసి అక్కడ ఉన్నటువంటి బోధన, బోధనేతర సిబ్బంది తోటి వారి సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటుపెద్దపల్లి జిల్లా అధ్యక్షుల కేశవరెడ్డి, జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, కోశాధికారి ఓదెలు,శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు, పచ్చ నూరి సురేందర్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్, సంజీవ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్. వి రమణ రావు , రాష్ట్ర సలహాదారులు, శ్రీధర్ పెద్దపల్లి మండలాధ్యక్షులు, రవి సుల్తానాబాద్ మండలాధ్యక్షులు, వెంకటేశ్వర్లు కరస్పాండెంట్, అనేకమంది రెస్పాండెంట్ మిత్రుడు వందలాది మంది ఉపాధ్యాయులు, వేలాదిమంది విద్యార్థులు, పెద్దపల్లి జిల్లా ట్రస్మా బాధ్యులు, పుర ప్రముఖులు, పట్టభద్రులు పాల్గొన్నారు.



## అమ్మా అనాథ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో యాదమ్మ అంత్యక్రియలు

**సూర్య తంగళ్లపెల్లి**



తంగళ్ళ పల్లి మండలం ఓబులా పూర్ గ్రామము లోని అమ్మా అనాథ వృద్ధాశ్రమంలోఅనాథ అయిన సంగే వార్ యాదమ్మ 46 సంవత్సరాలు అనారోగ్య పరిస్థితి వల్ల చని పోయారు. ఇట్టి సమాచారాన్ని జిల్లా సంక్షేమ అధికారికి,తంగళ్ళపల్లి ఎస్సైకి,గ్రామ కార్యదర్శి సమాచారాన్ని అందజే శారు. వారి బంధువులను రపించుకోని అమ్మా అనాథ వృద్ధాశ్రమం ట్రస్టు తరుపున యాదమ్మ అంత్య క్రియలు నిర్వహించడం జరిగింది. ఈ అంత్య క్రియ కార్యక్రమములో ట్రస్టు నిర్వాహకులు గడ్డం తిరుమల,గడ్డం శ్రీనివాస్, గడ్డం పురుషోత్తం,గడ్డం కనుకమ్మా,గడ్డం కృష్ణ వంశి,గడ్డం దిలీఫ్ కుమార్, వంతడ్పుల గణేశ్ సారథి కళాకారుడు,గ్రామ పంచాయితి సిబ్బంది,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 27న జగిత్యాల లో జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను దేశంలోనే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్సు తెచ్చి ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ప్రకటించి ఆచరణలో మాట తప్పారని అన్నారు. వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అదే విధంగా మిగతా ఉద్యోగాలను కూడా మాలల ఒత్తిడికి తలొగ్గి భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనిని నిరసిస్తూ అక్టోబర్ 27 న జగిత్యాలలో ఉమ్మడి జిల్లా సదస్సు జరుగుతుందని, కావున హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న మాదిగ విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ విభాగాల కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం, నాయకులు రేణిగుంట్ల సాగర్, దేవునూరి రవీందర్, అంబాల మధునయ్య, రొంటాల రాజ్ కుమార్, మోరే అరుణ్, రుద్రారపు రవి తేజ, రామంచ రాకేష్, కొడిపాక రక్షిత్, అంబాల చంతన్, గాజుల కుమార్ పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈవో

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా లడ్డు పులిహోర టెండర్ అన్యమతస్తులకు అవకాశం ఇవ్వలేదని, హిందువులే టెండర్ దక్కించుకున్నారని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మారుతి రావు తెలిపారు. ఈనెల 18న సూర్య పత్రికలో ప్రచురితమైన లడ్డు టెండర్ను అన్యమతస్తులకు ఇచ్చారంటూ ఈవోను నిలదీసిన బిజెపి నాయకులు వార్త కదనంపై సోమవారం రోజున సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాణి అధికారి స్పందించారు. సిరిసిల్ల వెంకన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా లడ్డు పులిహోర ప్రసాదాలు అమ్ముకొనుటకు దేవాదాయ చట్టం ప్రకారం బహిరంగ వేలం నిర్వహించామని తెలిపారు. ఇట్టి వేలంపాటలో వేములవాడకు చెందిన పులి మల్లేశం టెండర్ దక్కించుకున్నారు. లడ్డు పులిహోర ప్రసాదాల తయారీ దేవాలయ ఆవరణలోనే చేయించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 17 రథోత్సవం రోజున ప్రసాదాలు అమ్ముకొనే కౌంటర్ వద్ద భక్తుల సౌకర్యార్థం స్కానర్ ద్వారా చెల్లింపులు చేపట్టగా అందులో పాషా స్వీట్ హౌస్ అని ఫోన్ పే ద్వారా వచ్చినట్లు భక్తులు మాకు ఫిర్యాదు చేయగా వెంటనే వెళ్లి స్కానర్ ను తొలగించడం జరిగిందని తెలిపారు. అంతేగాని ప్రసాదాల తయారీ అన్యమతస్తుల ప్రమేయం లేదని కార్యనిర్వహణ అధికారి మారుతి రావు తెలిపారు.

## ఘనంగా ఆహ్వాన సభ వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సింగపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వాన సభ వేడుకలు సోమ వారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ రంగంలో అపార శాస్త్రీయ, సాంకేతిక మార్పులు వస్తున్నాయని, అందువలన ఈసీఈ విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. కళాశాల ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ అని, విద్యార్థులు ర్యాగింగ్ లేని పరిస్థితులను అదే విధంగా కొనసాగించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ కళాశాలలో ప్రభుత్వ నిబంధన ప్రకారము అన్ని వసతులు ఉన్నాయని, ముఖ్యముగా విద్యార్థులు ప్రయోగశాలలను సమర్థముగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ భౌతిక శాస్త్రము అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు పునాది వంటిదని, ఫిజిక్స్ ను మంచిగా నేర్చుకోవాల న్నారు. ఈ సమావేశంలో కో ఆర్డినేటర్ డాక్టర్ మధులత, అధ్యాపకురాలు గౌరీ పుండలిక్, డాక్టర్ బి. రమేష్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ విజేత పెద్దపల్లి జట్టు

**సూర్య యైటింక్లయి కాలనీ**

అక్టోబర్ 20 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్– 14 బాలురు బాలికలు ఫుట్ బాల్ టోర్న మెంట్ ఆదివారం స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏపీ జే అబ్దుల్ కలాం స్టేడియంలో టోర్నమెంట్ నిర్వహించగా పెద్దపల్లి బాలురు జట్టు 2–1 స్కోర్ తో కరీంనగర్ జట్టుపై విజయం సాధించి టోపీని కైవసం చేసుకుంది. అలాగే బాలికల విభాగం లో పెద్దపెల్లి జట్టుపై కరీంనగర్ బాలికల జట్టు విజయం సాధించి ట్రోఫీని అందుకుంది. ఈ టోర్నమెంట్ పెద్దపెల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల బాల బాలికల జట్లు పాల్గొన్నాయి. సుమారు 170 మంది బాల బాలికలు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా ఎసీఎఫ్ సెక్రెటరీ కొమ్రోస్ శ్రీనివాస్ పోటీలను ప్రారంభించగా, వివిధ జిల్లాల పీఈటి లు నక్క శ్రీనివాస్, శేఖర్, సత్య నారాయణ, సాయికుమార్లు కొనసాగించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జక్కుల దామోదర్ రావు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని ఏదో ఒక క్రీడలో నిత్యం సాధన చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని విద్యా ర్థులకు సూచించారు. స్పందన ప్రిన్సిపాల్ రవీందర్, రావు, ట్రస్మా ఉపాధ్యక్షులు టంగుటూరి రాజయ్య, శంకరయ్య, నక్క శ్రీనివాస్, సోమశేఖర్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### -17వ బెటాలియన్ కమాండెంట్ యస్.శ్రీనివాస రావు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని 17వ బెటాలియన్ కమాండెడ్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం,ఫ్లాగ్ డే సందర్భంగా సిరిసిల్ల పట్టణం సరదాపూర్ లోని 17వ బెటాలియన్ ఆవరణలో విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందుతూ పట్టుదల, ఓర్పు, సహనంతో శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఉదయ్ భాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేతల ప్రభుత్వమే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది

**సూర్య సిరిసిల్ల టౌన్**




పదేళ్లుగా రైతులను అడుగ డుగున మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయ త్నం చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. నిన్నటి రోజు సిరిసిల్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా కోసం ధర్నాలు చేయడాన్ని తప్పుపడుతూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ చేతల ప్రభు త్వమని ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మనల్ని పొందుతున్నామ న్నారు. దీనిని జీర్ణించుకోలేక భారత రాష్ట్ర సమితి నేతలు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు కేసీఆర్ సర్కారు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని,లక్షల ఎకరాలు ఉన్న వారికే రైతుబంధు ఇచ్చాడని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డెక్కి ధర్నాలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు. మీ పాలననచ్చకే ప్రజలు ప్రజాపాలనవైపు ఉన్నారని గుర్తు చేశారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలి పారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,ఏల్లె లక్ష్మీనారా యణ,మ్యాన ప్రసాద్,కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టుపై పిడుగు వ్యక్తికి స్వల్ప గాయాలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం అనంతపల్లె కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త యామ జనార్ధన్ సోమవారం సాయంత్రం పొలం పనులలో ఉండగా దగ్గరి లోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అతని నివాసంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అలవాల ధర్మయ్య పరామర్శించారు. ఏది ఏమైనాప్పటికీ పెను ప్రమాదం తప్పింది.

# ఆర్.జి-3, ఎ.పి.ఎ ఏరియా ప్రాతినిధ్య సంఘం నూతన కమిటీల పరిచయ కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3 ఏరియా జి.ఎం.కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కు సంబంధించిన వివిధ నూతన కమిటీల పరిచయ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ కి ముందుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సన్మానించారు. తదుపరి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు సంబంధించిన వివిధ కమిటీల ప్రతినిధులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ




కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతూనే, సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడానికి యాజమాన్యానికి యూనియన్ తరపున ఎల్లప్పుడూ సహకరిస్తామన్నారు. అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే స్ఫూర్తిదాయక నినాదంతో ముందుకెళ్తూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం ముందుంటదన్నారు. కావున ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూ, సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. నూతన కమిటీల సభ్యులందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్.నరసింహారెడ్డి, ధర్మపురి, ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఓసిపి-2 ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జే.రాజశేఖర్, వివిధ గనులు, విభాగాధిపతులు, అధికారులు నూతన కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని జి.ఎం.కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సర్వే విభాగం జనరల్ మేనేజర్ ఎం.డి.జైనుల్లాబద్దీన్ ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.డి.జైనుల్లాబద్దీన్ సింగరేణి సంస్థలో సుమారు 35 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శవన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎంలు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఫైనాన్స్ ఎ.జి.ఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్ అధికారులు కె.చంద్ర శేఖర్, పి.రాజా రెడ్డి, డి.జనార్ధనరెడ్డి, బి.వి.సత్యనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, రాజేంద్ర ప్రసాద్, గుర్రం శ్రీహరి, శ్యామల, రాజేశ్వరి, కళ్యాణ్, ఇతర విభాగాధిపతులు, సర్వే విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయానిధి

**సూర్య, కోనరావుపేట**



నిరుపేదలకు వరం సీఎం సహాయానిధి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన తైదల మరియా కు 27500 రూపాయలు, మంగిలిపెల్లి దేవయ్యకు 12 వేలు, ప్రశాంత్ కు 12వేలు, జ్యోతి కీ 25 వేలు సీఎం సహాయానిధి నుండి సుమారు 76 వేల విలువైన నాలుగు చెక్కులు మంజూరు కాగా సోమవారం స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం లబ్ధి పొందాలనే ఉద్దేశ్యం తో ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నామని అన్నారు. మండల అభివృద్ధి కీ సుమారు 6 కోట్ల సి ఆర్ ఆర్ నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యం తో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకున్న పేదలు సీఎం సహాయానిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాందాల లింబయ్య, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చందనగిరి గోపాల్. గొట్టే రుక్మిణి,మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి, నాయకులు రాస రవీందర్ రెడ్డి, ముదాం సత్యం, ముదాం ప్రదీప్, నారాయణ, చల్ల వెంకటరెడ్డి,బోయిని లింగయ్య,గొట్టే శంకర్ తదితరులు పాల్గొన్నారు

## లడ్డు తయారీలో అన్యమతస్తుల ప్రమేయం లేదు

**సూర్య, సిరిసిల్ల టౌన్**




సిరిసిల్లలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో లడ్డు తయారీలో అన్యమతస్తులు ప్రమేయం లేదని, హిందువుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దగ్గరుండి లడ్డులను తయారు చేయించామని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు ఉప్పల విట్టల్ రెడ్డి,తీగల శేఖర్ గౌడ్,చేపూరి నాగరాజు తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాము దేవస్థానం చైర్మన్ గా పనిచేస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తున్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా లడ్డు టెండర్ పులి మల్లేశంకు అప్పగించినట్లు తెలిపారు.లడ్డు, పులిహోర తయారీ కూడా దేవస్థాన ఆవరణలోనే జరిగిందని ఇందులో అన్యమతస్తుల ప్రమేయం ఏమీ లేదని తెలిపారు. లడ్డు పులిహోర అమ్మకా లప్పుడు స్కానర్ వాడకంలో ముస్లిం వచ్చిందని భక్తుల నుండి ఫిర్యాదు రాగానే వెంటనే స్కానర్ ను తొలగించామని తెలిపారు.ఎక్కడ కూడా హిందువుల మనోభావాలు దెబ్బ తీయలేదని, తామంతా సనాతన ధర్మాన్ని పాటించే వాళ్లమేనని వారు స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున హుండీ లెక్కింపు చేపట్టారు.గతంతో పోలిస్తే ఈసారి భారీగా ఆదాయం తగ్గింది.శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియగా దేవస్థానం ఆవరణలో హుండీ లెక్కింపు చేపట్టారు.10 రోజులపాటు దేవాలయానికి వచ్చిన భక్తులు స్వామివారికి సమర్పించిన కట్న,కానుకలను లెక్కించారు. దేవస్థానానికి రెండు లక్షల 68,165 రూపాయలు ఆదాయం సమకురింది.గతంలో మూడు లక్షల 25 వేల ఆదాయం రాగా ఈసారి భారీగా ఆదాయం తగ్గింది.మరోవైపు లడ్డూ, పులిహోర టెండర్ ద్వారా 1,32,116 కొబ్బరి ముక్కల వేలంలో 20,116 రూపాయలు రూపాయలు వచ్చాయి. ఆలయ ఈవో మారుతి ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు చేపట్టారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి..

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

**సూర్య, గంభీరావుపేట**



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు .గంభీరావుపేట మండలం నాగంపేట ,మల్లు పల్లె, రాజేశ్వర రావు నగర్ గ్రామాలలో సింగల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు.గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సామాగ్రిని ముందుగానే ఏర్పాటు చేసిందని ప్రతి ఒక రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో సందుపట్ల రాజిరెడ్డి ,సింగిల్ విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్దుల రమణ మల్లారెడ్డి ,రాగుల అంజిరెడ్డి, రాజ్ వీర్ ,సత్యం జంగంపల్లి గంగరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీలు నాగభూషణం పరశురాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పిట్ల వెంకటి ,ఎర్ర కిషన్ గౌడ్ , బాలయ్య , జంగంపెల్లి శేఖర్, గడ్డి హరీష్ వివిధ గ్రామాల రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల,కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సరైన సమయాకి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మోడల్ పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి విద్యార్థులకు ఉన్న సమస్యలు అడుగగా నీటి సమస్య , సరైన సమయానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పడంతో, తక్షణమే డిపో డిఎం తో మాట్లాడి బస్సు సరైన సమయానికి పంపించాలని మరియు అదనంగా ఒక బస్సు నడపాలని ఆదేశించారు.అలాగే నీటి సమస్య కు బోర్ మోటర్ ఏర్పాటు చేశారు. డిపో మేనేజర్ స్పందించి సమయానికి బస్సు సౌకర్యం కల్పించారు. విద్యార్థులు సమస్యలు చెప్పగానే నీటి సమస్య, బస్ సౌకర్యం సమస్యను తీర్చిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెస్క్యూ పోటీలలో ప్రతిభ కనబరిచిన అడ్రియాల గని కార్మికులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఈనెల 16,17 వ తేదీలలో జరిగిన 53 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో అడ్రియాల ప్రాజెక్టు ఏరియా సభ్యులు అన్ని విభాగాలలో తమ సత్తా చాటారని ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ముఖ్యంగా బెస్ట్ ఇన్ థియరీ, రెస్క్యూ %ం% రికవరీలో మొదటి స్థానం, మొదటి స్థానం బెస్ట్ మెంబర్, రెండవ స్థానం బెస్ట్ మెంబర్, మొదటి స్థానం బెస్ట్ క్యాప్టన్, ఓవరాల్ గా ప్రథమ స్థానం పొందడంలో జట్టు సభ్యులు విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా వారిని జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బి.సత్యనారాయణ, ప్రాజెక్టు ఆఫీసర్ కొలిపాక నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియంను చదును చేయించిన ఏఐటీయూసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో ని రాణి రుద్రమదేవి స్టేడియం ను సోమవారం చదును చేయించారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి, డిటి రావు, గంధం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టేడియం ను సింగరేణి డోజర్ ద్వారా చదును చేయించారు. స్టేడియంను చదును చేయించాలని జిఎం నరేందర్ సుధాకర్ రావు కు ప్రతిపాదనలు అందించగా ఆయన ఆదేశాలతో స్టేడియం ను చదును చేయించారు. తుమ్మలను, చెత్తా చెదారం ను తొలగించారు.

## భూమి విక్రయించి మోసం చేసిన వారిపై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మ్యాక రమేష్ కు కరీంనగర్ నివాసులైన అన్ రెడ్డి ప్రకాష్ రెడ్డి, అన్ రెడ్డి అరుణ అను వారు వారికున్న 7 ఎకరాల 19 గుంటలను అమ్ముతానని నమ్మబలికి మొత్తం రూపాయాలు ముట్టిన తర్వాత ఐదు ఎకరాల 32 గుంటలు పట్టా చేసి మిగతా భూమిని చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని, పట్టా చేయాలంటే అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారని బాధితుడు రమేష్ ఫిర్యాదు మేరకు ఇద్దరి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి సోమవారం తెలిపారు.

## ప్రతి మహిళ ఆర్థిక స్వతంత్ర దిశగా అడుగులు వేయాలి

**- వోరగంటి ఆనంద్**

**సూర్య, తంగళ్ళపల్లి**




హార్వెస్ట్ మినిస్ట్రీస్ సహకారంతో తిరుపతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాలోని తంగెలపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకొవలని,ప్రతి మహిళ ఆర్థిక స్వతంత్ర దిశగా అడుగులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శ్రీ కెలెబ్ రాయపాటి,కో ఆర్డినేటర్ జి.శ్రీధర్,పాస్టర్ సామ్యేల్,దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సందీప్,గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో ఆకట్టుకున్న సిరిసిల్ల నేతన్న ఆవిష్కరణలు

## - పద్మశాలిస్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు దుబాయ్ వెళ్లిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్

## - హరి ప్రసాద్ ను సన్మానించిన దుబాయ్ పద్మశాలి అసోసియేషన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల చేనేత కళకు వన్నెతెచ్చిన కళాకారుడు వెల్తి హరిప్రసాద్ అద్భుత ఆవిష్కరణలు దుబాయ్ వాసులను ఆకట్టుకున్నాయి. దుబాయ్ లోని పద్మశాలి ఏమిరేట్స్ అసోసియేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. దుబాయ్ ఎమిరేట్స్ పద్మశాలి అసోసియేషన్ బాధ్యులు గుత్తికొండ రవిచంద్ర,సరస్వతిలు సిరిసిల్ల నేత కళాకారుని అరుదైన ప్రతిభను గుర్తించి దుబాయ్ కి ఆహ్వానించారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో హరి ప్రసాద్ తన చేతిలో చేనేత మగ్గంపై రూపుదిద్దుకున్న ఎన్నో అరుదైన ఆవిష్కరణలను ప్రదర్శించారు. రాజన్న సిరిపట్టుచీరలతోపాటు అంతరించిపోయిన పట్టు



పీతాంబరాలను పునసృష్టించిన హరి ప్రసాద్ ఆ చీరలను దుబాయ్ వేదికగా ప్రదర్శించారు. అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర,దబ్బనంలో,ఉంగరంలో దూరే పట్టుచీరలతో పాటు వస్త్రాలపై నూలు పోగుల అల్లికతో రూపొందించిన పలు చిత్రపటాలను కూడా ఈ సందర్భంగా హరిప్రసాద్ ప్రదర్శించి అందరి మన్ననలు అందుకున్నారు. ఇప్పటికే చేనేత రంగంలో అనేక ఆవిష్కరణలు చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్న హరిప్రసాద్, జీ 20 లోగోను వస్త్రం పై నేసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు అందుకున్న సంగతి తెలిసిందే. సిరిసిల్ల పట్టణంలోని మధ్యతరగతి పద్మశాలి కుటుంబంలో జన్మించిన హరి ప్రసాద్ తన సొంత తెలివితేటలతో, చేనేత కళపై మక్కువతో మగ్గంపై అద్భుత ఆవిష్కరణలు చేస్తున్నాడు. ఈ కోవలో తన ప్రతిభను గుర్తించి దుబాయ్ దేశానికి ఆహ్వానించడం పట్ల దుబాయ్ ఏమి రేట్స్ పద్మశాలి అసోసియేషన్ సభ్యులకు హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమిరేట్స్ పద్మశాలి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గుత్తికొండ రవిచంద్ర,సరస్వతిలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించి ప్రజల ధన,మాన, ప్రాణాలను రక్షించే పోలీసుల పాత్ర మరువలేనిదని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్ నిర్వహించిన సంస్కరణ సభలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలసి పాల్గొన్నారు.ముందుగా పోలీసులచే గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా 14 మంది పోలీసులు ఒక హెూంగార్డు వీర మరణం చెందినారని, 1959 సంవత్సరంము అక్టోబర్ 21 తేదీన భారతదేశ లడఖ్, చైనా సరిహద్దు ప్రాంతంలో అక్సాయి చిన్ వద్ద భారతదేశ భద్రత సిబ్బంది పై చైనా పోలీస్ కాల్పులు జరిపిన సందర్భంలో ఈ ఘటనలో వీర మరణం పొందిన సైనికుల త్యాగాలను గుర్తించిన భారత ప్రభుత్వం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం దినంగా నిర్వహించాలని ప్రకటించింది. అప్పటి నుండి ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ -21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ, జితేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 15 వ తేదీ నుండి 21 వరకు జిల్లాలో అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమరులైన పోలీస్ కుటుంబాలను శాలువాతో సన్మానించి ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి చిరు కనుక అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐ లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎస్.ఐ సుభాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన మహనీయుడు అబ్దుల్ సుభాన్ అని కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టే ప్రసాద్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎన్నికల సమయంలో తాడిచెర్ల మండలం కొయ్యూరు మండలంలో 1993 జూన్ 14 ఎడ్లపల్లి వైపు ట్రాక్టర్ పై వెళుతుండగా నక్సల్స్ పేల్చిన బాంబ్ బ్లాస్టింగ్ లో అబ్దుల్ సుభాన్ అసువులు బాసాడు. పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ముందు గల దివంగత ఎస్.ఐ ఎం.ఏ. సుభాన్ విగ్రహానికి కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టే ప్రసాద్ తో పాటు ఏ.ఎస్.ఐ బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది తో పాటు అమరవీరుడు సుభాన్ కుటుంబ సభ్యులు ఇర్ఫాన్, అంజుమ్, అర్షియా, అఫ్రా లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ భూక్య బాలాజీ, హెడ్ కానిస్టేబుల్ టీ.బాపు, కానిస్టేబుల్ లు జంగిలి. రమేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.



# సర్వే లో జైనుల్లాబద్దీన్ సేవలు గణనీయం

### -జీఎం సుధాకర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కార్పోరేట్ సర్వే విభాగం జనరల్ మేనేజర్ ఎం.డి.జైనుల్లాబద్దీన్ సేవలు గణనియమని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఈ నెల పదవి విరమణ పొందుతున్న సర్వే జీఎం ను సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో సోమవారం ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.డి.జైనుల్లాబద్దీన్ సింగరేణి సంస్థలో సుమారు 35 సంవత్సరాల పాటు వివిధ హెూదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం లు గుంజపడుగు.రఘుపతి, బండి.సత్య నారాయణ, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్ అధికారులు కె.చంద్ర శేఖర్, పి.రాజా రెడ్డి, డి.జనార్ధనరెడ్డి, బి.వి.సత్యనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, రాజేంద్ర ప్రసాద్, గుర్రం శ్రీహరి, శ్యామల, రాజేశ్వరి, కళ్యాణ్, ఇతర విభాగాధిపతులు, సర్వే విభాగం అధికారులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లను దళితులకే కేటాయించాలంటూ నిరసన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**




శాంతినగర్ బైపాస్ లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దళితులకే కేటాయించాలని మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేపట్టారు.సిరిసిల్ల అంబేద్కర్ నగర్ కు చెందిన మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయంను ముట్టడించారు. నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇల్లు నిర్మించి ఇచ్చిందని అవి శిథిలావస్థకు చేరగా తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి భూములను చదును చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని తెలిపారు.నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను దళిత కేటాయిస్తామని జెంటిల్మెన్ ఒప్పందం చేసుకొని తీరా ఈరోజు ఇతర కులస్తుల కూడా డబుల్ బెడ్ రూమ్ లను కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుల కోసం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లను దళితులకే ఇవ్వాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,కల్లూరి చెందిన తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**సూర్య వెల్గటూర్**



అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల రాజు(40)కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళాతో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికీ ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైనా రాజు ఏ పని చేయకుండా తరచూగా డబ్బుల కోసం భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో గత 15రోజుల క్రితం భార్య తమ పుట్టింటికి వెళ్ళింది.ఈ నెల 16 తేదీన భార్యతో మాట్లాడి ఇంటికి తీసుకొద్దామాని భర్త వెళ్లగా అక్కడ భార్య భర్తల మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తోంది.మద్యం మైకంలో క్రింద పడి తీవ్ర గాయలకు లోనాయ్యాడా. ఇంక ఏదైనా జారిగిందా స్పష్టంగా తెలియవాల్సింది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతుని యొక్క వయసు 40 సంవత్సరాలు ఉంటుందని , మృతదేహాన్ని కోరుట్ల ప్రభుత్వాసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే కోరుట్ల ఎస్సై .87126 56790, కోరుట్ల సీఐ, 8712656820 నంబర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశంలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# వరి ధాన్యం కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలి

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలంలోని తడగొండ ,అనంతపల్లి ,బోయిన్పల్లి కోదురుపాక , జగ్గారావు పల్లి, మాన్వాడ, మల్లాపూర్ నర్సింగాపూర్, విలాసాగర్ మర్లపేట గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించకుండా నేరుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చి విక్రయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా రైస్ మిల్లర్ల తో కుమ్మక్కై బస్తాకు నాలుగు కిలోల చొప్పున కట్ చేసి రైతులను మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా రైస్ మిల్లర్లు ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టి తీసుకురావాలని అవసరమైతే వారి లైసెన్స్ క్యాన్సిల్ చేయడంతో పాటు పిడి యాక్ట్ కూడా నమోదు చేపిస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత వ్యవసాయ అధికారి ప్రణీత సింగిల్ విండో చైర్మన్లు బోయినపల్లి వెంకటరమణ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ముదుగంటి సురేందర్ రెడ్డి,తీపి రెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ , మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ల తో పాటు మాజీ,డైరెక్టర్ లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు పాల్గొన్నారు.



# అనాదల నోట్లో అన్నం...

# నర్సయ్య సార్ త్యాగం...

**- అవసాన దశలో అన్నీ తానై... ఔరా అనిపించుకుంటున్న వైనం... - ఎందరినో చేరదీసి...ప్రయోజకులను జేసి...**

**- తల్లికి వచ్చిన పక్ష వాతమే...అమ్మ అనాదాశ్రమానికి ప్రేరణ...**

**- 46సంవత్సరాలు వివిధ రంగాల్లో ప్రజా సేవ చేస్తున్న మల్లుగారి నర్సయ్య గౌడ్ సార్ పై సూర్య ప్రత్యేక కథనం...**

**సూర్య, గంభీరావుపేట**

అనాదల నోట్లో అన్నం ఆయన...ఎందరో అభాగ్యులకు ఆలంబన ఆయన... ఆయనే గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మల్లుగారి నర్సయ్య గౌడ్... ఉద్యోగం వదులుకుని మానవ సేవలో తరిస్తున్నారు. విద్యార్థి దశలోనే 1983లో రాష్ట్రస్థాయి ఉత్తమ సామాజిక సేవా కార్యకర్తగా..ఉస్మానియా యూనివర్సిటీ చే బంగారు పథకాన్ని సాధించిన తొలి తెలంగాణ విద్యార్థి. తండ్రిని కోల్పోయిన తన బాల్యాన్ని బీడీ ప్యాకింగ్ కార్మికుడిగా జీవితాన్ని మొదలుపెట్టి ఉన్నత చదువులు చదివి వచ్చిన ఉద్యోగ అవకాశాలను వదులుకుని ఊపిరి నిచ్చిన ఊరిలో ఊపిరి వదిలేంతవరకు తన ఊరిలో సేవ చేయాలన్న అసాధారణ వ్యక్తి మల్లు గారి నర్సయ్య గౌడ్.అతని ఆకలి ఆరాటం చిన్నప్పటినుండి సేవా కార్యక్రమాల వైపుకు నడిపించి 46 సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రస్థానంలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ ఆశించిన వారికి నేనున్నాను అని బతుకు భరోసానిస్తూ సేవా భావం ఉన్నవారికి స్ఫూర్తిగా నిలుస్తున్న వ్యక్తిత్వం నర్సయ్య గౌడ్ ది. అతని విద్యార్థి దశలోనే చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా కార్యకర్తగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి 1983లో బంగారు పతకం సాధించిన తొలి తెలంగాణ విద్యార్థిగా తన జీవిత పర్యంతం సేవ చేయాలన్న సంకల్పంతో 57 మందికి రక్తదానం చేసి ప్రాణాలు నిలబెట్టారు. చిన్న నాడు తన చదువుకు ఎంత కష్టమైందో ఆ అనుభవముతో విజ్ఞాన విద్యాలయం స్థాపించి వేలాది నిరుపేదలకు ఉచిత విద్యను అందించి ఆదరణ లేక వైద్యం అందక ఆధారనలేక వైద్యం అందక బ్రతకాల్సిన తన తండ్రి మరణించిన అనుభవముతో వైద్య సహాయం అనివార్యతను గుర్తించి అతి నిరుపేదలైన 23 మంది చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు 29 మందికి క్యాన్సర్ బాధితులకు సుమారు 300కు పైగా వివిధ శస్త్ర చికిత్సలు చేయించారు.తండ్రి దశదిన కర్మకు డబ్బులు లేకపోవడం వల్ల తన గేదెను అమ్మిన డబ్బులతో తన తండ్రి దశదినకర్మ చేసిన నాటి అనుభవంతో నిరుపేదలైన సుమారు రెండు వేల పైగా కుటుంబాలకు 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారంలో ఐదు రోజులు మక్కా గట్కా రొట్టెలతో గడిపిన ఆకలి అనుభవంతో హాస్టల్ ద్వారా ఆశ్రమము ద్వారా అనార్థులైన చాలామందికి అన్నదానం చేస్తూ వస్తున్నారు. తన తల్లి పక్షవాతం బారిన పడి 11 సంవత్సరాలు మంచం పైన వృద్ధాప్య వేదనను చూసిన అనుభవముతో వృద్ధులకు సేవలు అందించి ఆదరించాలని 2006 సంవత్సరం నుండి మా వృద్ధాశ్రమము ద్వారా సేవలు అందిస్తూ ప్రస్తుతం 31 మంది అభాగ్య వృద్ధులకు ఆశ్రమం కల్పించారు. కరోనాలో సైతం వృద్ధులతో ఉండి స్వయంగా సేవలు అందించారు. మానవత్వమే మనిషి తత్వంగా మార్చుకొని సేవలతోపాటు సామాజిక బాధ్యతగా సుమారు 15 వేలకు పైగా మొక్కలు నాటి పెంచి పర్యావరణంపై తనకున్న చిత్తశుద్ధిని చాటుకుంటున్నారు. మహిళ సాధికారిక మరియు పలు చైతన్య కార్యక్రమాలలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 12 మంది పేదల పెళ్లిళ్లు చేసి వారికి అండగా నిలిచారు. మండల కేంద్రంలో స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి అమరవీరుల స్థూపం చాకలి ఐలమ్మ స్వామి వివేకానంద అల్లూరి సీతారామరాజు మొదలైన వివిధ విగ్రహాలను నెలకొల్పి దేశభక్తిని చాటుకున్నారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 260 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మూడు నెలలు పాటు అందించారు. ఆదివారం వచ్చే వివిధ ప్రాంత ప్రజలకు అంబలి మంచినీరు అందించారు. ఫ్లోరైడ్ బారి నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడానికి మొట్టమొదలు 2007 సంవత్సరంలోనే ప్యూరిఫైడ్ నీరు రెండు రూపాయలకే 20 లీటర్లు అందించడం జరిగింది. ఇలా ఎన్నో ఎన్నెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నర్సయ్య గౌడ్ అసాధారణ వ్యక్తిత్వాన్ని మానవ విలువలు తెలిసిన వారందరూ అభినందించాల్సిందే ఆదర్శంగా తీసుకోవాల్సిందే.

### ఈ జన్మ సార్ పుణ్యమే..



నిరుపేద ఎస్సీ కుటుంబంలో పుట్టిన నాకు గుండెకు సంబంధించిన వ్యాధి రావడం వల్ల ఎవ్వరు సహాయం చేయక పోవడం వల్ల ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న నన్ను సార్ సొంత ఖర్చులతో హైదరాబాద్ నిమ్స్ కు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి 1988 జూన్ లో గుండె ఆపరేషన్ చేయించి ప్రాణాలు నిలబెట్టారు. నేను స్కూల్లో పని చేస్తూ నా కుటుంబంతో హాయిగా ఉన్నానంటే అది నరసయ్య సార్ గారిదే పుణ్యం. నాలాంటి ఎందరికో వైద్య సహాయం అందించి పునర్జన్మని ఇచ్చిన మానవతా మూర్తి.

**-దోబీ దేవయ్య దమ్మన్నపేట**

### ఈ జీవితంలో ఆయన రుణం తీర్చుకోలేనిది



మాది లింగన్నపేట గ్రామం తండా చదువుకు నోచుకోని నిరుపేద కుటుంబంలో పుట్టిన నేను పశువుల కాపరిగా పది సంవత్సరాల వయసులో నరసయ్య సార్ కంటపడటం వల్ల వారు మా తండ్రి గారి వెంటపడి చదువుకు ఒప్పించి నన్ను చేరదీసి హాస్టల్ నందు ఉంచుకొని నా వయసుకు తగ్గట్టుగా ఏడవ తరగతి ప్రైవేట్ గా పాస్ చేయించి పదవ తరగతి వరకు ఉచితంగా చదివించడం వలన నేను ఎదిగి డాక్టర్ అయి ఎయిమ్స్ ఢిల్లీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నానంటే కారణం నరసయ్య సారే. నా పశువుల కాపరి జీవితాన్ని డాక్టర్ను చేసిన సారు రుణం ఈ జీవితంలో తీర్చుకోలేనిది. నాలాగా ఎందరినో చదివించి ఎదిగించినవారు మాలాంటి వారికి ఆదరనీయులు ఈ సమాజానికి ఆదర్శనీయులు.

**-రవినాయక్ ఎయిమ్స్ ఢిల్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్.**

### పేద కుటుంబాలకు అతడోకా ధైర్యం



మా గ్రామంలోని కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో నిరుపేదలు ఎవరైనా మరణిస్తే వారి అంతక్రియలలో పాల్గొనడమే కాకుండా వారి కుటుంబాలకు 50 కేజీల బియ్యం చాలా పేదలైన వారికి డబ్బులు కూడా ఇస్తూ సార్ మానవత్వం చాటుకుంటున్నారు. నిరుపేదలైన వందలాది మందికి సహాయం అందిస్తూ ఆధరువుగా నిలుస్తూ ధైర్యం కల్పిస్తున్నారు. వారిసేవలు మరువరానివి వారికి ధన్యవాదములు.

**- టేకుమల్ల బాలయ్య, గంభీరావుపేట**

### సరే నా దైవం - సార్ ఇదే నా జీవితం..



నేను 18 సంవత్సరాల నుండి అనాథ వృద్ధాశ్రమంలో నరసయ్య సార్ దగ్గర ఉంటున్నాను. నాకు ఎవ్వరూ లేరు. తల్లైనా తండ్రైన అన్నిసారే. నన్ను కన్నతల్లి తండ్రుల కన్నా ఎక్కువగా నాకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ, నా బట్టలు మందులు సకల అవసరాలు తీరుస్తూ కంటికి రెప్పలాగా నన్ను చూసుకుంటున్న సారు నాకు దేవుడు. నా ఆరోగ్యం బాగా ఉండదు. నాకు ఎక్కువగా ఏమీ తెలవదు. నా అనే వారు ఎవరూ లేరు అయినా ఏ లోటు లేకుండా అన్ని సేవలు అందిస్తున్న సారదే ఈ జీవితం. ఆశ్రమంలో మరణించిన 28 మందికి దహన సంస్కారాలు చేసినట్లుగానే నా అంత్యక్రియలు కూడా సార్ చేతుల మీదుగా జరగాలన్నదే నా కోరిక.

**రవి, ఆశ్రమ వాసి.**

### మానవత్వమే మనిషి తత్వంగా అలవర్చుకోవాలి



ప్రాణం ఉన్నంతవరకు సాటి మనిషికి సాయం చేయాలన్నదే నా లక్ష్యంగా, నా ఊరే నా ఊపిరిగా భావించి చిన్ననాటి చెడు రోజులు ఇచ్చిన అనుభవాల నుండి మొలకెత్తిన సామాజిక సేవా బీజాలను విలువల వృక్షాలుగా ఎదిగింప చేసుకుని సమాజంలో అందరినీ ప్రేమించాలి అందరి సంతోషం కోసం పరిశ్రమించుటలోనే జీవిత పరమార్థం ఉందని సేవలోనే పరమాత్ముని దర్శించవచ్చునని నమ్మకంతో విమర్శకుల విమర్శల బలముతో విభిన్న రీతిలో నా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నా తల్లితండ్రుల ఆశీర్వాదంతో భగవంతుడి కృపతో ఆత్మీయుల అండదండలతో నా వంతుగా సమాజ హితం కోసం చేస్తున్న సేవలు నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. నన్ను ప్రోత్సహిస్తున్న ఆత్మీయులందరికీ అభివాదములు.

**-మల్లుగారి నర్సయ్య గౌడ్, సామాజిక సేవ కార్యకర్త, గంభీరావుపేట**

## టీచర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న కోరపెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు

**సూర్య, జమ్మికుంట రూరల్**




అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ ఎక్సలేన్స్ అవార్డు - 2024 కార్యక్రమాన్ని హైదరాబాద్ కు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ వారు హైదరాబాద్ లోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో ఆదివారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. 33 జిల్లాల నుండి టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎన్నిక కాబడిన 50 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ ముఖ్య అతిథులు టీచర్ ఎక్సలేన్స్ అవార్డును ప్రధానం చేస్తూ సన్మానించడం జరిగింది. అవార్డు అందుకున్న సందర్భంగా గుడిమిల్ల బలరాం ను జమ్మికుంట మండల విద్యాధికారిని మంతెన హేమలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. సమ్మయ్య, కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఎస్. కుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## చెరువును పొలం చేసిన బిజెపి నేత

**- జీవనోపాధిని కోల్పోయామని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మత్స్యకారులు**

**సూర్య, జూలపల్లి**



అది ఒకప్పుడు చెరువు 18.01 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది.శివారు రైతులకు సాగునీటితో పాటు,పశువుల దాహార్తి తీర్చేది.చెరువులో చేపలను పెంచి సుమారు 200 మంది జీవనోపాధిని పొందేవారు.అది ఇప్పుడు ఆనవాళ్లు లేకుండా పూర్తిగా ఆక్రమణ చెరలో చిక్కింది. మండలంలోని వడ్కాపూర్ గ్రామ శివారులో 654 సర్వే నెంబరులో 18.01 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కోమటికుంట చెరువును బిజెపి నేత కన్నం అంజయ్య అతని కుటుంబ సభ్యులు కబ్జా చేసి చెరువు కట్టను సైతం తొలగించి చెరువు ఆనవాళ్లు లేకుండా పూర్తిగా తొలగించి పొలం మడులు ఏర్పాటు చేసి సాగు చేస్తున్నారని చెరువు మాయం చేయడంతో చెరువులో చేపలు పెంచుకొని జీవనోపాది పొందే 200 మంది మత్స్యకారులం జీవనోపాధి కోల్పోయమని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి విచారణ చేపట్టి చెరువును పునరుద్ధరించాలని పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.గత 30 సంవత్సరాల నుండి ఇప్పటివరకు కోమటికుంట చెరువుకు సంఘం ఆధ్వర్యంలో శిస్తూ,లీజు ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన "హైడ్రా" హైదరాబాదు నగరంలో చెరువులు,కుంటలు ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తున్నారని వడ్కాపూర్ ఏకంగా చెరువు ఆనవాళ్లు కూడా లేకుండా మాయం చేసి పంట పొలంగా మార్చి సాగుచేస్తూ మత్స్యకారుల పొట్ట గొట్టిన సదరు బిజెపి నాయకులు కన్నం అంజయ్య పై చర్య తీసుకొని చెరువును పునర్నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘంఅధ్యక్షులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకట్ల స్వామి, ఉపాధ్యక్షులు జెట్టి సతీష్, కోశాధికారి తీగల రమేష్, డైరెక్టర్లు జెట్టి రాజయ్య,కనకట్ల శ్రీనివాస్, జెట్టి వెంకటేశం, రాజయ్య,కనకట్ల కొండయ్య,చిక్కుడు స్వామి పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో రూ.4 లక్షల ఎల్ఓసి మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండల ముస్త్యాల గ్రామానికి చెందిన సుందిల్ల నవీన్ కి రూ.4 లక్షల ఎల్ఓసి మంజూరు చేసి అందచేశారు. ముస్త్యాల గ్రామానికి చెందిన సుందిల్ల నవీన్ కి ఊపిరితిత్తుల సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రూ. 4 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.